RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 235 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 29, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన మల్లికార్జు ఖర్గే

**ఆవిర్భావ కార్యక్రమానికి హాజరైన సోనియా,రాహుల్**



న్యూఢిల్లీ,డిసెంబర్28(ప్రజామంటలు): భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పార్టీ ఆఫీస్ బేరర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాటం,

మిగతా... 2లో

## రామయ్యను దర్శించుకున్న

# రాష్ట్రపతి ముర్ము

**ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు**

**ప్రత్యేక పూజల అనంతరం వేదాశీర్వచనం- రాష్ట్రపతి వెంట మంత్రులు, అధికారులు**



భద్రాద్రికొత్తగూడెం,డిసెంబర్28(ప్రజామంటలు): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారు. బుధవారం ఉదయం ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ముర్ము ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి తాయారు అమ్మవారి ఆలయంలో వేద పండితుల చేత వేదాశీర్వచనం అందించి స్వామివారి జ్ఞాపిక శాలువాతో రాష్ట్రపతిని ఆలయ అర్చకులు ఘనంగా సత్కరించారు. భద్రాచల పర్యటనలో భాగంగా రాజమండ్రి నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్ లో భద్రాద్రి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..శ్రీ సీతారామచంద్ర మూర్తిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలో స్వామివారికి ద్రౌపది ముర్ము ప్రత్యేక పూజలు చేశారు. తొలిసారి భద్రాచలానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరంరాష్ట్రపతికి అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసాద్ పథకం శిలాఫకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ తమిళిసై, మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్ ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ అభివృద్ధి అందరి బాధ్యత

మిగతా... 2లో

## ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం

# ముమ్మాటికి తప్పే

- సిఎం కెసిఆర్‌కు సాక్ష్యాలు ఎలా చేరాయి
- ఆధారాలను మీడియాకు ఎలా ఇచ్చారు ?
- దర్యాప్తు సంస్థ తన పరిధి దాటి వ్యవహరించింది
- 45 అంశాల ఆధారంగా సిట్‌నుంచి సిబిఐకి కేసు
- హైకోర్టు తీర్పుకాపీలో పలు అంశాలు వెల్లడి





హైదరాబాద్,డిసెంబర్28: ఎమ్మెల్యేల ఎర కేసులో ముఖ్యమంత్రికి సాక్ష్యాలు ఎవరు ఇచ్చారో చెప్పడంలో సిట్ విఫలమైందని హైకోర్టు జడ్జి వ్యాఖ్యానించింది. దర్యాప్తు సమాచారం సీఎంకు చేరవేతపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇన్వెస్టిగేషన్ అధికారుల దగ్గర ఉండాల్సిన ఆధారాలన్నీ మీడియాకి ప్రజల వద్దకు వెళ్లిపోయాయని పేర్కొన్నారు. దర్యాప్తు సమాచారాన్ని మీడియా తో సహా ఎవరికీ చెప్పకూడద న్నారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసును సీబీఐకి అప్పగిస్తూ ఇటీవల హైకోర్టు తీర్పు ఇవ్వగా.. బుధవారం ఆ తీర్పు కాపీ సీబీఐకి అందింది. దీంతో హైకోర్టు జడ్జి ఇచ్చిన తీర్పుకాపీలోని పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కాపీ ప్రకారం.. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం ముమ్మాటికి తప్పేనని జడ్జి అభిప్రాయపడ్డారు. దర్యాప్తు ప్రారంభ దశలోనే కీలక ఆధారాలు బహిర్గతమయ్యాయని కామెంట్ చేశారు. సిట్ చేసిన ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా కనిపించలేదని తెలిపారు. దర్యాప్తు ఆధారాలను బహిర్గతం చేయడం వల్ల విచారణ సక్రమంగా జరగదన్నారు. ఆర్టికల్ 20, 21 ప్రకారం న్యాయమైన విచారణతో పాటు దర్యాప్తు కూడా సరైన రీతిలో జరగాలని నిందితులు కోరవచ్చని చెప్పారు. ఇక ఈ కేసుకు సంబంధించి బీజేపీ పిటిషన్ మెయింటైనబుల్ కాకపోవటంతో డిస్మిస్ అయింది. నిందితులు దాఖలు చేసిన రిట్ పిటిషన్లను పరిగణలోకి

మిగతా... 2లో

## చిన్న పిల్లలే మన దేశ భవిష్యత్తు





**ఏకలవ్య గురుకుల పాఠశాలను ప్రారంభించిన రాష్ట్రపతి**

**భద్రాద్రి, రామప్పలను సందర్శించిన ముర్ము**

భద్రాచలం,డిసెంబర్28(ప్రజామంటలు): చిన్న పిల్లలే మన దేశ భవిష్యత్తు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. బుధవారం భద్రాచలంలో వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ పూజారుల సమ్మేళనానికి రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆన్ లైన్ ద్వారా ఏకలవ్య మోడల్ గురుకులాలను ప్రారంభించారు. అందరికీ నమస్కారం అని తెలుగులో చెప్పి రాష్ట్రపతి ప్రసంగం మొదలుపెట్టారు. ప్రముఖ కవి దాశరథి కలం నుంచి జాలువారిన 'నా తెలంగాణ కోటి రతనాల

మిగతా... 2లో

## ఫామ్‌హౌస్ కేసులో

# ఇంతకు దోషులెవరో?

- బిజెపి, బిఆర్ఎస్ పార్టీల తీరు బాధితులుగా చిత్రీకరణ
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చేరిక నుంచే విచారణ సాగాలి
- ఈ విషయంలో త్వరలోనే సిబిఐకి ఫిర్యాదు
- మీడియాతో చిట్‌చాట్‌లో పిసిసి చీఫ్ రేంవత్
- గాంధీభవన్‌లో ఘనంగా కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవం



హైదరాబాద్,డిసెంబర్28(ప్రజామంటలు): ఫాంహౌస్ కేసు విచారణ సరైన పద్దతిలో జరగడం లేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కేసులో బీఆర్ఎస్, బీజేపీలు పార్టీలు రెండు బాధితులే అయినప్పుడు దోషి ఎవరని ప్రశ్నించారు. ఫాం హౌస్ కేసులో కాంగ్రెస్ ఇంప్లీడ్ పిటిషన్ వేయాలా వద్దా అన్న అంశంపై చర్చ జరుగుతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ కేసులో నలుగురిలో ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ మారిన వారేనని అన్నారు. పార్టీ మారిన వారికి బీఆర్ఎస్‌లో మంచి పదవులు ఇచ్చారని.. అది కూడా అవినీతి కిందకే వస్తుందని అన్నారు. 2018 నుంచి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై విచారణ జరపాలని

మిగతా... 2లో

## భారత్‌లో కరోనా

# డేంజర్ బెల్స్

- జనవరి నాటికి కోవిడ్ విజృంభించే ఛాన్స్
- అప్రమత్తం చేసిన కేంద్ర ప్రభుత్వం
- విదేశాల నుంచి వస్తున్న వారికి వైరస్
- ఇప్పటికే 39మందికి పాజిటివ్‌గా గుర్తింపు



న్యూఢిల్లీ,డిసెంబర్28(ప్రజామంటలు): భారత్‌లో కరోనా డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో ఎక్కడా పెద్దగా కొవిడ్ కేసులు నమోదు కానప్పటికీ.. వచ్చే జనవరి నెల మధ్య కాలం నాటికి కరోనా మహమ్మారి విజృంభించే అవకాశం ఉన్నది. కేంద్ర ఆరోగ్యశాఖ వర్గాలే స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించాయి. గతంలో కొవిడ్ విజృంభించిన తీరును బట్టి వచ్చే జనవరి మాసం మధ్యలో కేసులు పెరిగే అవకాశం ఉందని ఆరోగ్యశాఖ అంచనా వేసినట్లు ఆ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. చైనా, జపాన్, దక్షిణకొరియా లాంటి దేశాల్లో కరోనా విజృంభిస్తుండటంతో దేశంలో అదే పరిస్థితి వస్తే ఎదుర్కోవడానికి భారత్ సిద్ధమైంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పరిస్థితిని అదుపులో పెట్టేలా ఏర్పాట్లు చేశారు. ఇవాళ కూడా దుబాయ్ నుంచి తమిళనాడుకు వచ్చిన ఇద్దరిలో కరోనా మహమ్మారిని గుర్తించారు. చెన్నై ఎయిర్‌పోర్టులో వారి శాంపిల్స్ సేకరించి జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపించారు. ఈ రెండు కేసులతో కలిపి డిసెంబర్ 24 నుంచి 26 మధ్య దేశంలో కరోనా బారినపడిన అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య 39కి చేరింది. మొత్తం 498 విమానాల నుంచి 1780 మంది శాంపిల్స్ సేకరించారు. అందులో 39 మందికి కరోనా పాజిటివ్

మిగతా... 2లో



## ఫార్మాసిటీని

# రద్దు చేయాలి

- ఫార్మాకంపెనీలతో హైదరాబాద్‌కు కాలుష్యం ముప్పు
- రైతుల భూములతో ప్రభుత్వం వ్యాపారం
- రైతుల పాదయాత్రలో పాల్గొన్న కోమటిరెడ్డి

హైదరాబాద్,డిసెంబర్28(ప్రజామంటలు): ప్రభుత్వం వెంటనే ఫార్మా సిటీని రద్దు చేయాలని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేసారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి కోట్ల రూపాయలకు ఫార్మా కంపెనీలకు అమ్ముకుంటోందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేసిన

మిగతా... 2లో

## 30న యాదాద్రికి

## రాష్ట్రపతి ముర్ము

యాదగిరిగుట్ట,డిసెంబర్28(ప్రజామంటలు): ఈ నెల 30వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహస్వామిని దర్శించుకోవడానికి వస్తున్నారు. ఆమె యాదగిరిగుట్ట వస్తున్న నేపథ్యంలో.. భద్రతా చర్యలు ముమ్మరం చేశారు. ఇప్పటికే పోలీస్ అధికారులు పర్య వేక్షించారు. ఇకపోతే 30 రాష్ట్రపతి రాక కారణంగా ఉదయం సుప్రభాత సేవ నుంచి మధ్యాహ్నం నివేదన వరకు స్వామివారి దర్శనాలు నిలిపివేస్తున్నట్లు ఈఓ గీతారెడ్డి తెలిపారు.




## ఇక టెన్త్‌లో ఆరు పేపర్లు..

- కుదించిన విధానాన్ని అమలుకు సర్కార్ నిర్ణయం

హైదరాబాద్,డిసెంబర్28(ప్రజామంటలు): పదో తరగతి పరీక్షల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చింది. గతంలో టెన్త్ లో 11 పేపర్లు ఉండగా.. వాటి సంఖ్యను ఆరుకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి పది వార్షిక పరీక్షలను కేవలం ఆరు పేపర్లతోనే నిర్వహించనున్నారు. 2022-23 నుంచి

మిగతా... 2లో

## ప్రజానాడి





## దేశానికి ప్రత్యామ్నాయ

# రాజకీయాలు చూపనున్న బీ.ఆర్.ఎస్

- తెలంగాణ అభివృద్ధిని ఓర్వ లేక అడ్డు పాడుతున్న బిజెపి ప్రభుత్వం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



హుస్నాబాద్ డిసెంబర్ 28(ప్రజా మంటలు): భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయాలు చూపనుందని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించనుందని, దేశ సర్వతోముఖాభివృద్దే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని, ఆ దిశలో బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందుకు సాగుతున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ 7 మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మిగతా... 2లో



## మీకు ఎలాంటి అమ్మాయి కావాలి

- నానమ్మ, అమ్మ లక్షణాలున్న వారిని ఇష్టపడతా
- విలేకరి ప్రశ్నకు రాహుల్ గాంధీ ఆసక్తికర సమాధానం

న్యూఢిల్లీ,డిసెంబర్28(ప్రజామంటలు): రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర రెండోరోజు ఢిల్లీలో కొనసాగు తున్నది. పెండ్లిపై ఒకరు ప్రశ్నించగా.. ఆయన సమాధానం కోసం

మిగతా... 2లో

ప్రజా మంటలు

## ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం

# ముమ్మాటికి తప్పే

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్న హైకోర్టు.. జీవో 63 ద్వారా ఏర్పాటుచేసిన సిట్‌ను రద్దు చేసింది. ఎఫ్ ఐ ఆర్ 455/2022 ను సీబీఐకి బదిలీ చేసి.. సిట్ చేసిన దర్యాప్తును రద్దు చేసింది. 26 కేసుల జడ్జిమెంట్లను కోట్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. కేసు సీబీఐకి ఇవ్వడానికి 45 అంశాలను హైకోర్టు ప్రస్తావించింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రెస్‌మీట్‌ను కూడా హైకోర్టు ఆర్డర్‌లో చేర్చింది. సిట్ ఉనికిని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. దర్యాప్తు సంస్థ తన పరిధి దాటి వ్యవహరించిందని హైకోర్టు అభిప్రాయపడింది. కోర్టుకు ఇవ్వాల్సిన డాక్యుమెంట్లను పబ్లిక్ చేశారని హైకోర్టు



మండిపడింది. కేసీఆర్‌కు సాక్ష్యాలు ఎవరిచ్చారో చెప్పడంలో సిట్ విఫలమైందని కూడా హైకోర్ట్ వ్యాఖ్యానించింది. దర్యాప్తు సమాచారం కేసీఆర్‌కు చేరవేతపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సిట్ దర్యాప్తు సక్రమంగా జరిగినట్లు అనిపించట్లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. సిట్ చేసిన దర్యాప్తును రద్దు చేసి సీబీఐకి బదిలీ చేసింది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి (తాండూరు), గువ్వల బాలరాజు (అచ్చంపేట), బీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్), రేగా కాంతారావు (పినపాక)ను ఢిల్లీకి చెందిన కొందరు వ్యక్తులు సంప్రదించారని ఎమ్మెల్యేలు ఆరోపించారు. పార్టీ ఫిరాయిస్తే వారికి ఒక్కొక్కరికీ రూ.100 కోట్ల చొప్పున ఇస్తామని.. దాంతోపాటు కాంట్రాక్టులు కూడా ఇప్పిస్తామని ప్రలోభానికి గురిచేసేందుకు ప్రయత్నించారని చెప్పారు. ఈ కేసులో రామచంద్ర భారతి అలియాస్ సతీశ్ శర్మ, మరొకరు తిరుపతికి చెందిన సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన నందకుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన సిట్‌ను ఏర్పాటు చేశారు. ఆరుగురు పోలీస్ ఉన్నతాధికారులతో ఆరుగురు సభ్యులుగా సిట్ ఏర్పాటైంది. నల్గొండ ఎస్పీ రాజేశ్వరి, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ కల్మేశ్వర్, నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, శంషాబాద్ డీసీపీ జగదేశ్వర్‌రెడ్డి, మొయినాబాద్ సీఐ లక్ష్మిరెడ్డిలను సిట్ సభ్యులుగా ఎంపిక చేశారు.



## ప్రముఖ కవి శ్రీభాష్య విజయసారథి కన్నుమూత

**సంతాపం తెలిపిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**

**కరీంనగర్ డిసెంబర్ 28(ప్రజా మంటలు):** పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ సంస్కృత పండి తులు శ్రీ భాష్యం విజయ సారథి మృతి చెందడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయ సారథి మృతి చెందిన విషయం తెలుసుకున్న వినోద్ కుమార్ హైదరాబాద్ నుంచి హుటాహుటిన కరీంనగర్ చేరుకొని విజయసారథి భౌతికకాయంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. సంస్కృత భాషను విస్తృతంగా ప్రజలలోకి తీసుకొని వెళ్లి సంస్కృత భాష అభివృద్ధి కోసం విజయ సారథి ఎనలేని కృషి చేశారని వినోద్ కుమార్ అన్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో వివిధ విద్యా సంస్థల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించిన మహా వ్యక్తి అని, కరీంనగర్ లోని యజ్ఞ వరహా స్వామి ఆలయ ట్రస్టీగా విశేష కృషి జరిపిన గొప్ప వ్యక్తి విజయ సారథి అని, భాష్యం విజయసారథి మృతి రాష్ట్రానికి తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని, మనోధైర్యంతో ఉండాలని కోరుకుంటున్నానని వినోద్ కుమార్ తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ రామకృష్ణారావు తదితరులు తమ సంతాపం తెలిపారు.

# రామయ్యను దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

అని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము అన్నారు. దేశంలో ఆలయాలను సందర్శించే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. తన పర్యటనలో శ్రీశైల మల్లన్నను భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నానని చెప్పారు. పిల్లలు దేశ భవిష్యత్ అని..చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. తెలుగు నేర్చుకోవడానికి తనకు ఇంకా సమయం పడుతుందన్నారు. అనంతరం ద్రౌపది ముర్ము వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మక్క- సారలమ్మ జన్‌జాతి పూజారి సమ్మేళనంలో పాల్గొ న్నారు. ఈ సమ్మేళనం తర్వాత కుమురంభీం



ఆసిఫాబాద్, మహబూబాబాద్ జిల్లాల్లో నిర్మించిన ఏకలవ్య గురుకుల పాఠశాలను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం రామాలయంలో ఏర్పాటు చేసిన ప్రసాద్ పథకంలో భాగంగా సుమారు రూ.41 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళ సై సౌందరాజన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, భద్రాచలం శాసనసభ్యులు పొదెంవీరయ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రపతి సందర్భంగా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

వీణ' అన్న మాటలను పలికిన రాష్ట్రపతి... అటువంటి గడ్డపై రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా పర్యటిస్తున్నానని తెలిపారు. త్వరలోనే తెలుగు నేర్చుకుంటానన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకరంగం దేశంలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సమ్మక్క సారలమ్మ పూజరుల సమ్మేళనం సామాజిక సామరస్యానికి ప్రతీక అని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం వృద్ధి నొందుతుందని, అందుకు వానవాసి కళ్యాణ పరిషత్ కృషి అభినందనీయమన్నారు. ఒక్క ప్రభుత్వం వల్లే పూర్తి స్థాయిలో సమాజ అభివృద్ధి సాధ్యంకాదని, ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిలిసై, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పువ్వాడ అజయ్, సత్యవతి, ఎంపి కవిత, భద్రాద్రి కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు... భద్రాద్రి రామయ్యను రాష్ట్రపతి ముర్ము దర్శించు కున్నారు. ప్రధాన ఆలయంలో శ్రీసీతారామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద రాష్ట్రపతికి అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ప్రసాద్ ' పథకం శిలాఫకాన్ని ఆవిష్కరించారు. తర్వాత వర్చువల్ విధానంలో కొమరంభీం ఆసిఫాబాద్ , మహబూబాబాద్ జిల్లాల్లోని ఏకలవ్య పాఠశాలలను ప్రారంభించారు. అనంతరం రామప్ప దేవాలయానికి చేరుకున్న ఆమెకు ఘన స్వాగతం పలికారు. రుద్రేశ్వరుడిని దర్శించుకుని రాష్ట్రపతి పూజలు చేశారు. రాష్ట్రపతికి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను వేద పండితులు అందించారు. మేడారం సమ్మక్క సారలమ్మ సారేను మేడారం ఆదివాసీ పూజారులు రాష్ట్రపతి, గవర్నర్ లకు ఇచ్చారు. ఆలయ విశిష్టత, నిర్మాణం, యునెస్కో గుర్తింపుకు కోసం తయారు చేసిన డోసియర్ వివరాలు, వరల్డ్ హెరిటేజ్ బాడి విధించిన నిబంధనలు, తదితర అంశాలను రాష్ట్రపతికి కాకతీయ హెరిటేజ్ ట్రస్టు కన్వీనర్ పాండురంగారావు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు. రాష్ట్రపతితో పాటు పూజల్లో పాల్గొన్న వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్, రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకరరావు, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు. భద్రాచలం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో రామప్ప ఆలయానికి రాష్ట్రపతి ముర్ము వచ్చారు. హెలిప్యాడ్ నుంచి బ్యాటరీ కారులో యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు ఆమె చేరుకున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా రామప్ప ఆలయాన్ని భద్రతా అధికారులు పూర్తిగా వారి ఆధీనంలోకి తీసుకున్నారు.

ప్రసాద్ పథకంలో భాగంగా కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రామప్ప చుట్టుపక్కల కల్పించనున్న మౌలిక సదుపాయాల శిలాఫలకం, కామేశ్వరాలయ పునర్ నిర్మాణ శిలాఫలకాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. రామప్ప ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం 'ప్రసాద్' పథకంలో భాగం గా రూ.61.99 కోట్లను మంజూరు చేసింది. ఈ పథకంలో 4 డి మూవీ హాల్, కాకతీయ తోరణం ఆర్చీ, గా÷-దర్గ÷న్, ప్లేగ్రౌండ్, వాహనాల పార్కింగ్, హోటళ్లు, షాపింగ్ మాల్స్, రహదారుల విస్తరణ, లైటింగ్, సిట్టింగ్ బెంచీలు, సీసీ కెమెరాలు, సర్వేలైన్స్ సిస్టంలు ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సోలార్ విద్యుత్ పవర్‌ప్లాంట్, చెరువులో జెట్టి బోట్స్ తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

## భారత్‌లో కరోనా

# డేంజర్ బెల్స్

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 188 మంది కొవిడ్ బారినపడ్డారు. దాంతో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 3,468కి చేరింది. కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. చైనాలో కొవిడ్ కేసులు రోజు రోజుకీ పెరుగుతుండటంతో కేంద్రం అలర్ట్ అయింది. మహమ్మారి కట్టడికి చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే మరిన్ని కీలక సూచనలతో పాటు, హెచ్చరికలనూ జారీ చేసింది. మాస్క్ లు తప్పనిసరిగా ధరించాలని, శానిటైజర్లు వాడాలని చెప్పింది. రానున్న 40 రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటిస్తూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని కేంద్రం ప్రకటించింది. ...తో పాటు దక్షిణ కొరియా, జపాన్ దేశాల్లోనూ కొవిడ్ కేసులు పెరుగుతుండడంతో కేంద్రం ఇటీవలే కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు ఎయిర్ పోర్టుల్లో కరోనా పరీక్షలు తప్పనిసరి చేసింది. గత రెండు రోజుల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో కలిపి మొత్తం 6వేల మంది విదేశీ ప్రయాణికులకు టెస్టులు చేయగా.. అందులో 39మందికి కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్యశాఖ తెలిపింది. అయితే దేశంలో గత 24 గంటల్లో 188 కొత్త కొవిడ్ కేసులు నమోదు కాగా.. ప్రస్తుతం రికవరీ రేటు 98.8శాతంగా ఉంది.

# ఇక టెన్త్‌లో ఆరు పేపర్లు..

(మొదటి పేజీ తరువాయి)

పదోతరగతి పరీక్షల్లో సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. సైన్స్‌పేపర్‌లో ఫిజిక్స్, బయాలజీ రెండింటికి సగం సగం మార్కులు కేటాయించింది. ఈ మేరకు పరీక్షల విధానంలో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో ప్రభుత్వం పది వార్షిక పరీక్షల పేపర్లను 11 నుంచి ఆరుకు కుదించిన విషయం తెలిసిందే. విద్యాశాఖ ప్రతిపాదన మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో తెలుగు, ఇంగ్లీష్, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులను చెరో రెండు పేపర్లుగా పరీక్షలు నిర్వహించేవారు. ఇక హిందీ సబ్జెక్ట్‌కు ఒకే పరీక్ష నిర్వహించేవారు. పదో తరగతి పరీక్షలను ఏప్రిల్ 3 వ తేది నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పదో తరగతి బోర్డు పరీక్షలు ఆరు పేపర్లతోనే నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీ పరీక్షకు మూడు గంటల సమయాన్ని కేటాయిస్తున్నామని చెప్పారు. టెన్త్ ఎగ్జామ్స్ సన్నద్ధతపై మంత్రి కార్యాలయంలో సమీక్షించారు. వంద శాతం సిలబస్ తో పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల్లో వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే ఇంటర్నల్ ఛాయిస్ ఉంటుందని, సూక్ష్మ రూప ప్రశ్నలకు ఛాయిస్ లేదని వెల్లడించారు. ఇందుకు సంబంధించి నమూనా ప్రశ్నా పత్రాలను వెంటనే విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, వీటికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులకు సూచించారు. సెలవు దినాల్లో కూడా ప్రత్యేక తరగతులను నిర్వహించాలని తెలిపారు. ఏదైనా సబ్జెక్టులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక బోధన చేయాలని సూచించారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ప్రీ÷నైల్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తీర్ణత శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీని

# రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చోట కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ఒకే చోట వందల కంపెనీలు ఏర్పాటు చేస్తే.. హైదరాబాద్ చుట్టుపక్కల ఎవరూ ఉండలేరని తెలి పారు. పార్టీలకతీతంగా పోరాటం చేయాలని సూచించారు. ఫార్మా సిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో బాధిత రైతులు పాదయాత్రను నిర్వహిస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమం ఫార్మా సిటీ ప్రతిపాదిత గ్రామం మేడిపల్లి నుంచి ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం వరకు సాగింది. మంగళవారం ప్రారంభమైన ఈ పాదయాత్ర బుధవారం ఇబ్రహీంపట్నం చేరుకుంది. ఇక్కడ పాదయాత్ర ప్రారంభం కాగానే భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వచ్చి రైతులకు సంఘీభావం తెలిపారు. రైతులతో కలిసి కొంత దూరం ఆయన నడిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి సారవంతమైన భూములను లాక్కోవడం, రైతలను వీధుల పాటు చేయడం తగదన్నారు. ఫార్మాసిటీతో లాభం లేదన్నారు. రాష్ట్రంలో రైతులకు రక్షణ లేకుండా పోయింద న్నారు. ఇదిలావుంటే యాదాద్రి జిల్లా బీఎన్ తిమ్మాపురం భూనిర్వాసితుల ధర్నా కొనసాగుతోంది. ఇటీవలే కోమటిరెడ్డి వారిని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నాను. సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడాను. గ్రామస్తులకు అన్యాయం జరగకుండా చూడాలని చెప్పడం జరిగింది. భూనిర్వా సితులకు ధైర్యం చెప్పి పోరాటానికి మద్దతు తెలిపాను. స్వాపురం రిజర్వాయర్ కోసం సేకరించిన భూములకు పరిహారం ఇవ్వాలని కోరుతూ బీఎన్ తిమ్మాపురం వాసులు పోరాటం చేస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ ప్రకారం భూములకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఇండ్ల నష్టపరిహారం కూడా ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం ఇవ్వాలని కోమటిరెడ్డి అన్నారు.

## ఫామ్‌హౌస్ కేసులో

# ఇంతకు దోషులెవరో?

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ డిమాండ్ చేశారు.ఈ అంశంపై త్వరలోనే సీబీఐకి ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఫాం హౌస్ కేసుపై అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. నేరం జరిగిందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తామే విచారణ జరుపుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మరోవైపు నేరమే జరగలేదం టున్న బీజేపీ సీబీఐ విచారణ కోరడాన్ని రేవంత్ తప్పుబట్టారు. సిట్ విచారణకు బీజేపీ, సీబీఐ విచారణకు బీఆర్ఎస్ ఎందుకు భయపడుతున్నా యని ప్రశ్నించారు. పార్టీలు రాజకీయ ప్రయోజ నాల కోసం దర్యాప్తు సంస్థలను వాడుకుంటు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసును రెండు కోణాల్లో చూడాలని రేవంత్ రెడ్డి అన్నారు. టీఆర్ఎస్, బీజేపీ రెండు బాధితులుగా చూపిస్తున్నారని.. మరి ఇందులో దోషి ఎవరు అని ప్రశ్నించారు. విచారణ ఒకరిని బాధితుని కింద.. మరొకరిని నేరగాని కింద జరుగుతుందన్నారు. నేరం జరిగింది.. కానీ విచారణ తామే చేస్తాం అనడం ద్వారా టీఆర్ఎస్ లోపం బయటపడిందని వ్యాఖ్యలు చేశారు. నేరమే జరగలేదని అంటూనే సీబీఐ విచారణ అడగడం ద్వారా బీజేపీ లోపం బయటపడుతుందని తెలిపారు. సీబీఐ విచారణ అనగానే బీజేపీ, సిట్ విచారణ అనగానే టీఆర్ఎస్ ఎందుకు సంకలు గుద్దుకుంటున్నాయని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. రాజకీయ అవసరాలకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే కొనుగోలు కేసులో కాంగ్రెస్ ఇంప్లీడ్ పిటీషన్ వేయాలా వద్దా అనే దానిపై చర్చ జరుగుతోం దన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నలుగురిలో ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ మారిన వారని తెలిపారు. పార్టీ మారిన వారికి టీఆర్ఎస్‌లో మంచి పదవులు ఇచ్చారని.. ఇది కూడా కరప్షన్ కిందే వస్తుందన్నారు.

అందుకే కొనుగోలు కేసు.. ఇన్ కంప్లీట్ కేసు అని చెప్పుకొచ్చారు. కాబట్టి 2018 నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేల దగ్గర నుంచి విచారణ జరగాలని సీబీఐకి ఫిర్యాదు చేయనున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ ఆత్మనే సిద్ధాంతంగా రచించుకొని ఆచరిస్తున్న పార్టీ ఏదైన ఉంటే అది కాంగ్రెస్ పార్టీయే అని తెలిపారు. మహాత్మగాంధీ ఇచ్చిన స్ఫూర్తిని కాంగ్రెస్ శ్రేణులు కొనసాగిస్తారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ పాలనలో సమూలమార్పులు తీసుకొచ్చారని, మహిళా రిజర్వేషన్ బిల్లును నాడు బిజెపి అడ్డుకుందని చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఉందంటే అది కాంగ్రెస్ నిర్ణయమే అని వివరించారు. దేశ ప్రజలపై బ్రిటిష్ విధానాలను రుద్దాలని బిజెపి ప్రయత్నిస్తుందని, రాహుల్ పాదయాత్ర భయంతోనే మోడీ కోవిడ్ రూల్స్ తీసుకొచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటి పై కేంద్రాన్ని కెసిఆర్ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. జనవరి 26 నుంచి హాత్ సే హాత్ జోడో యాత్రకు కదలిరావాలని, వ్యక్తిగత సమస్యలపై కాకుండా ప్రజా సమస్యల పై పోరాడేందుకు పార్టీ శ్రేణులు ముందుకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ అంజన్ కుమార్ యాదవ్, మహేష్ కుమార్ గౌడ్, మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, బలరాం నాయక్, సంభాని చంద్రశేఖర్, పొన్నం ప్రభాకర్, మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణు గోపాల్, సేవాదల్ చీఫ్ ప్రసాద్, గడ్డం వినోద్, రామచంద్రారెడ్డి, వినోద్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సంగిశెట్టి జగదీష్, రోహిన్ రెడ్డి, సమీర్ ఉల్లా, అనుబంధ సంఘాల ఛైర్మన్‌లు మెట్టు సాయి, నూతి శ్రీకాంత్, సునీతా రావ్ తదితరులు హాజరయ్యారు.

## దేశానికి ప్రత్యామ్నాయ

# రాజకీయాలు చూపనున్న బీ.ఆర్.ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, భారత్ రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ ద్వారా కూడా దేశంలో విప్లవాత్మక, గుణాత్మక మార్పులను చేసి చూపిస్తామని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి నిరూపించామని, తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వ మంత్రులు ప్రతినిత్యం కితాబు ఇచ్చే పరిస్థితి చూస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల ప్రజలు కూడా అందుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ లక్ష్యం అని వినోద్ కుమార్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రం సరిహద్దున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, చత్తీస్ గడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి... తెలంగాణతో కలిసి ఉంటామని చెబుతున్నారని వినోద్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామిక దేశంలో ప్రశ్నించే గొంతుకలు ఉండాలని, చరిత్ర తెలిసిన వారే చరిత్ర వీరులు అవుతారని వినోద్ కుమార్ అన్నారు.

**తెలంగాణ అభివృద్ధిని ఓర్వలేక అడ్డుపడుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓర్వలేకపోతుందని, తెలంగాణ రాష్ట్రానికి నిధులు, రుణాలు రాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని



వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అదాని అంబానీలకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతోందని ఆయన అన్నారు. దేశంలోని బ్యాంకులను కోట్లాది రూపాయలు నిండా ముంచిన ఘనులు దర్జాగా విదేశాల్లో జల్సాలు చేస్తున్నారని, కేంద్రంలోని ప్రభుత్వం చేష్టలుడిగి చోద్యం చూస్తోందని వినోద్ కుమార్ అన్నారు. ఇలాంటి విషయాలను ఎక్కడికక్కడ చర్చ పెట్టాలని, ప్రజలకు వాస్తవాలను వివరించాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను అప్పులు చేసి నిర్మించామని, అయితే ఈ అప్పులను పెట్టుబడులుగా చూడాలని వినోద్ కుమార్ ఉన్నారు. ఈ అప్పులను అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే వెచ్చించామని కానీ జీతభత్యాలు పెంచల కోసం కాదు అని వినోద్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వీ. సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఏడు మండలాల స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన

# మల్లికార్జు ఖర్గే


(మొదటి పేజీ తరువాయి)

సేవ, త్యాగం, అనే నినాదంతో 137 ఏళ్ల క్రితం ప్రారంభమైన కాంగ్రెస్ ప్రయాణం నిరంతరం కొనసాగుతోంది. కాంగ్రెస్ తన ఆశయాలు, లక్ష్యాలకు కట్టుబడి ఉందని మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మాట్లాడిన ఆయన మోడీ సర్కార్ తీరుపై మండిపడ్డారు. గంగా జమున సంస్కృతిని రూపుమాపే కుట్ర జరుగుతోందన్నారు. దేశంలో సాధారణ పౌరుడు అభద్రతా భావంలో ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పక్కదారి పట్టిస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ మౌనంగా ఉండబోదన్నారు. ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ ప్రయాణం.. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదర్శాలు, విలువలు, సూత్రాలకు.. మరోసారి తమల్ని తాము పునరంకితం చేసుకుంటామన్నారు.

## మీకు ఎలాంటి అమ్మాయి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

అంతా ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే, ఎప్పటిమాదిరిగానే నవ్వుతూ సమాధానమిచ్చారు. నానమ్మ ఇందిరా గాంధీ, అమ్మ సోనియా గాంధీల లక్షణాలు ఉన్న అమ్మాయిలను ఇష్టపడతానని తన మనసులో మాట వెల్లడించారు. ఇందిరగాంధీ అంటే తనకు ప్రాణమని, తనకు రెండో తల్లిలాంటిదన్నారు. ఈ సమయంలో రిపోర్టర్ కల్పించుకుని మీ నానమ్మ వంటి లక్షణాలున్న మహిళను వివాహం చేసుకోవాలను కుంటున్నారా? అని ప్రశ్నించాడు. దాంతో చాలా ఆసక్తికరమైన ప్రశ్న అడిగావంటూ రిపోర్టర్‌కు కితాబిచ్చాడు. నానమ్మ, అమ్మ.. ఇద్దరి లక్షణాలున్న మహిళల్ని తాను ఇష్టపడతానని చెప్పారు. భారత్ జోడో యాత్రలో భాగంగా యూట్యూబ్ ఛానల్ మాషబుల్ ఇండియా బాంబే జర్నీపై స్పెషల్ ఎపిసోడ్ నిర్మించింది. ఈ కార్యక్రమంలో అభిమానులు, సాధారణ ప్రజలు అడిగిన ప్రశ్నలకు రాహుల్ తనదైన శైలిలో సమాధాన మిచ్చి ఆకట్టుకున్నారు. ఈ వీడియో యూట్యూబ్‌లో వైరల్‌గా మారింది. మిమ్మల్ని కొందరు పప్పు అని పిలుస్తుంటే బాధేస్తుందా? అని అడగ్గా.. అలాంటిదేమీ లేదన్నారు. ఇదంతా రాజకీయంలో భాగంగానే తనను అంటుంటారని తేలిగ్గా తీసుకున్నారు. తన తండ్రి రాజీవ్‌గాంధీ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని, అమ్మ తనకు అన్ని విషయాల్లో మార్గదర్శిగా ఉంటారని స్పష్టం చేశారు. కార్లంటే ఇష్టమా అని ప్రశ్నించగా.. నిజానికి తనకు ఒక్క కారు కూడా లేదని చెప్పారు.



మల్లాపూర్ మండలం చిట్టాపూర్ లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నుకలిసి శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపిన చిట్టాపూర్ సర్పంచ్ కడకుంట్ల సాయి, సింగిల్ విండో చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి, ఎంపిటిసి మాయిస దేవక్క, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షులు నూతుల లక్ష్మీనారాయణ, పాలకవర్గ సభ్యులు మరియు బీఆర్ఎస్ నాయకులు



హైదరాబాద్ లో పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ హనుమంతరావు ఐఏఎస్ ను కలిసి ఇటీవల గ్రామాలలో పూర్తి చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, పలు అభివృద్ధి పనుల నిదులు త్వరిత గతిన మంజూరు చేయాలని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ

## మనఊరు మనబడి
## అభివృద్ధి పనుల శంకుస్థాపన

**ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు**

**మెట్ పల్లి డిసెంబర్ 28 (ప్రజామంటలు):** మెట్ పల్లి మండల కేంద్రంలో కోనరావుపేట్ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. అనంతరం పలు అభివృద్ధి



పనులు శంకుస్థాపన చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ.... పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులు కావాలని, గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చూడాలని, దీనికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ప్రైవేట్ పాఠశాలలో పిల్లలను చదివిపిస్తే అనవసరమైన ఖర్చులు అదనపు భారం అవుతుందని, అలాగే విద్యార్థులకు సరైన మౌలిక వసతులు ఉండవని, ప్రతి తల్లిదండ్రి ప్రైవేట్ పాఠశాలలో పిల్లల చదువుకుంటే బాగుపడతారని, ప్రభుత్వ పాఠశాలలో చదివితే బాగుపడారనే అపోహను తీసివేయాలని అన్నారు. మన ఊరు – మనబడి కార్యక్రమంలో భాగంగా 98 లక్షలు రూపాయలు చేపడుతున్న అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయడం జరిగింది.

## ఘనంగా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం

**సికింద్రాబాద్ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ 138 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బన్సీలాల్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు ప్యారడైజ్ మహాత్మాగాంధీ విగ్రహం, బోయిగూడ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి పలువురు వక్తలు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం ప్రభాకర్, డాక్టర్ శివకుమార్ లాల్, అనిల్ కుమార్ యాదవ్, ఎన్.విటల్ చిరంజీవి, రమేశ్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మంత్రి తలసాని**

**సికింద్రాబాద్ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, .మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం రాంగోపాల్ పేట డివిజన్ పరిధిలోని కాచిబౌలి నాలాలో పూడిక తొలగింపు, అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాలా పరిసర ప్రాంత ప్రజలు చెత్త, ఇతర వ్యర్థాలను నాలాలో వేయడం వలన నీరు సక్రమంగా నీరు వెళ్ళడం లేదని, దీంతో దుర్వాసన రావడం, దోమలు పెరిగి రోగాల బారినపడటం జరుగుతుందని వివరించారు. నాలాలో చెత్తను వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కాచి బౌలి లో నాలా వెంట ఉన్న గోడ శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉందని స్థానిక మహిళలు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆ ప్రాంతాన్ని పరిశీలించి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా తమ కాలనీలో వాటర్, సీవరేజ్ సమస్య పరిష్కరించాలని కోరగా, వెంటనే ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిటీ హాల్ నిర్మాణానికి కూడా వారం రోజులలో ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెత్త వాహనం సక్రమంగా రావడం లేదని తెలపగా, ప్రతిరోజు వాహనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా



మంత్రి మాట్లాడుతూ నాలా పూడిక తొలగింపు, ప్రహారీగోడ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ బస్తీ వాసులు నర్సింగ్ రావు, భగత్ సింగ్, ప్రశాంత్, వినోద్, జగ్గూ, కిషోర్, సత్యనారాయణ, రాజేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో పార్కుల అభివృద్ధి

**మంత్రి తలసాని**

**సికింద్రాబాద్ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పార్క్ లను ప్రజల భాగస్వామ్యం తో అభివృద్ధి చేయడం, నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి స్థానిక మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ముందుగా 18 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన సమోసా పార్క్, మరో 18 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన వెంకటాపురం పార్క్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం న్యూ బోయగూడ లోని హొటల్ అల్ పతా లైన్ లో 9.65 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ లైన్, బోయగూడ లోని బర్ల బాలయ్య దొడ్డి వద్ద 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ పైప్ లైన్, న్యూ బోయగూడ లో 9.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ పైప్ లైన్, న్యూ బోయగూడ లో రైల్వే బ్రిడ్జి వెనుక 9.80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ పైప్ లైన్, భోలక్ పూర్ లోని విక్టరీ అపార్ట్ మెంట్ వద్ద 9.85 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజల అవసరాల నిమిత్తం నిర్మించిన పార్క్ లను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. చిన్న చిన్న వేడుకలు, పండుగలను కాలనీవాసులు అందరు కలిసి పార్క్ లో నిర్వహించుకోవడం వలన కాలనీ వాసుల మధ్య ఐక్యత మరింత బలపడుతుందని, కాలనీని మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశాలు ఉంటాయని వివరించారు. వెంకటాపురం పార్క్ పక్కన శిధిలావస్థలో ఉన్న కమిటీ హాల్ స్థానంలో నూతన భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఎంతో అద్భుతంగా పార్క్ ను అబివృద్ధి చేసి ఇవ్వడం పట్ల కాలనీ ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజల



అవసరాలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని చెప్పారు. గడిచిన 8 సంవత్సరాల లో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని, అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని తెలిపారు. అన్ని కాలనీలు, బస్తీలలో సీవరేజ్, వాటర్ లైన్, రోడ్ల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పద్మారావు నగర్ బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి
# పోలీస్ స్టేషన్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు

**కేటగిరి మొదటిలో 9వ స్థానం**

**చిగురుమామిడి డిసెంబర్ 28 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించిందని చిగురుమామిడి ఎస్సై సుధాకర్ తెలిపారు. నిన్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లను ఐదు విభాగాలుగా విభజించి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రకటించిన ర్యాంకుల్లో చిగురుమామిడి పోలీస్ స్టేషన్ మొదటి కేటగిరి లో తొమ్మిదవ స్థానం సంపాదించింది.

తెలంగాణ రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లకు వార్షిక పని విధానాన్ని ఆధారం చేసుకుని ర్యాంకింగ్స్ ప్రకటించడం జరిగింది. వివిధ ఫంక్షనల్ వర్టికల్ లలో పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పని విధానం ఆధారంగా...నేరాల నియంత్రణ, నేరాల ఛేదన, నేరాల ఇన్వెస్టిగేషన్, నేరస్తులకు జైలు శిక్ష పడేలా చేయడం, డయల్ 100 కు పోలీసులు స్పందించిన విధానము మరియు బాధితులు సంతృప్తిని వ్యక్తపరిచిన విధానం, పోలీస్ స్టేషన్ నిర్వహణ విధానం, హెచ్ఆర్ఎంఎస్ పని ప్రదేశం యొక్క మేనేజ్మెంట్ (5'ఎస్'), ట్రైనింగ్ మరియు పోలీసుల పని పద్ధతులను డిజిటలైజేషన్ చేయడంలో వివిధ పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రదర్శించిన ప్రతిభ ఆధారం చేసుకుని ర్యాంకులు ప్రకటించగా మొదటి కేటగిరీలోనీ 213 పోలీస్ స్టేషన్ లలో చిగురుమామిడి పోలీస్ స్టేషన్ 9వ స్థానంలో నిలవడం జరిగింది. పోలీస్ స్టేషన్ ను అన్ని భాగాల్లో అభివృద్ధి చేసి మెరుగైన పని విధానాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో 9వ స్థానంలో నిలపడం పట్ల తిమ్మాపూర్ సి.ఐ. శశిధర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఏసిపి కరుణాకర్ రావు, చిగురుమామిడి ఎస్.ఐ. డి. సుధాకర్ ను సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ లోని వివిధ విభాగాల్లో పనిచేసే పోలీస్ సిబ్బంది మెరుగైన పనితీరు కనపరచడం పోలీస్ స్టేషన్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి క్రమశిక్షణ, పట్టుదలతో ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో మెరుగైన






సేవలు అందించడంలో సిబ్బంది యొక్క కృషి ఎంతగానో ఉందని, పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు మండల ప్రజల సహకారం ఎంతగానో దోహద పడింది అని ఆయన అన్నారు.

జనగామలో బానోతు శ్రేయ పుట్టినరోజు సందర్భంగా బానోతు రుద్ర, మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో నివసిస్తున్న పేదవాళ్లకు అన్నదానం చేశారు. పాల్గొన్న మేము సైతం ఫౌండేషన్ తుంగ కౌశిక్, గన్ను కార్తిక్ ఎండి అబ్బాస్, బానోతు రుద్ర పరుశరాములు తదితరులు




## మెరుగైన సౌకర్యాలు
## కల్పించే దిశగా కృషి చేస్తాను

**మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణిప్రవీణ్**

**జగిత్యాల 28 డిసెంబర్ (ప్రజామంటలు):** జగిత్యాల అంగడి బజార్ రేకుల షెడ్డులో వ్యాపారస్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తానని మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు.





వ్యాపారస్తుల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ ఛైర్పర్సన్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ఆధునిక పనులకు ఎష్టిమేషన్ చేశారు. పట్టణంలో ఎన్నో ఏళ్ళ నుండి అంగడి ప్రతి గురువారం సాగుతోందని ఎంతో మంది వ్యాపారులు జీవనాన్ని సాగిస్తూ ఇక్కడ ఉపాధి పొందుతున్నారని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డా. నరేష్, సంబంధిత కౌన్సిలర్ అల్లే గంగసాగర్, పద్మశాలి సంఘము అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్, బట్టల వర్తక సంఘము అధ్యక్షులు ఎలిగేటి నర్సయ్య, టిఆర్ఎస్ నాయకులు క్యాదాసు నాగయ్య, డిఈ రాజేశ్వర్, ఏఈ అనిల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్
## ఇండ్ల ప్రారంభంలో తీవ్ర జాప్యం

**ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు**

**మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి**

**సికింద్రాబాద్ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** రాంగోపాల్ పేట డివిజన్ అంబేద్కర్ నగర్ బస్తీలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్దిదారులకు అలాట్ మెంట్ చేసి ఏడాది గడుస్తున్నా ఇంకా వారికి




అప్పచెప్పకపోవడం అన్యాయమని మాజీ మంత్రి, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణానికి గాను లబ్దిదారులు తమ ఇండ్లను అప్పచెప్పి 6 ఏండ్లు గడిచాయని, అప్పటి నుంచి వారు అద్దె ఇండ్లల్లో కిరాయి డబ్బులు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బుధవారం లబ్దిదారులు బేగంపేటలోని బీజేపీ ఆఫీస్ కు వచ్చి మర్రిశశిధర్ రెడ్డిని కలసి తమ గోడు వెల్లబోసుకున్నారు. స్పందించిన ఆయన త్వరలోనే జిల్లా కలెక్టర్, ఆర్డీవో లను కలసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో బీజేవైఎం సిటీ జనరల్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, నాయకులు మహేశ్, కృష్ణ, అజీజ్, ముస్తాఫా, రాజు, సదానంద్, జావీద్, గంగుభాయి, ముంతాజ్ బేగం, పద్మ, రుక్మిణీ, మంజుల, కళావతి, యాదమ్మ, షహీద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల
## పరిశీలించిన జడ్పీ సిఈఓ రఘువరన్

**మహాదేవపూర్ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** మహాదేవపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జడ్పీ సిఈఓ రఘువరన్



పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇండ్లలో నివాసం లేకపోతే లబ్ధిదారులను తొలగించడం జరుగుతుందన్నారు. పూర్తి చేసుకోక పోయిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుడికి ఇవ్వడం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో స ర్పంచ్ శ్రీపతిబాపు, ఎంపీపీ బి రాణి బాయి, ఎంపీడీఓ శంకర్ నాయక్ ఎంపీఓ ప్రసాద్ గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను కొనియాడిన నాయకులు

# సరిహద్దు సమస్యపై విమర్శలు తగవు!

చైనా సరిహద్దుల్లో మన బలగాలు నిరంతరాయంగా అప్రమత్తంగానే ఉంటూ శతృ సైన్యంతో పోరాడుతున్నాయి. పాక్ సరిహద్దుల్లో కూడా బలంగానే ఉన్నాయి. నెహ్రూ హయాం నాటి తప్పిదాలు జరగడం లేదు. సైనిక పాటవం పెరిగింది. రక్షణ రంగంలో మనం చైనాను ఢీకొనేందుకు ఎప్పుడూ వెనకాడడం లేదు. చైనా కూడా గతంలో లాగా మనముందు కాలుదువ్వడానికి సాహసించడం లేదు. అలాగే సైనికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోంది. ఆధునిక ఆయుధ సంపత్తిని అందిస్తోంది. ఒక్క ఇంచు జాగా కూడా పరాధీనం కాలేదని ఇటీవల పార్లమెంటులో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇచ్చారు. అయినా ఈ విషయంలో విపక్షాలు రచ్చ చేశాయి. సరిహద్దుల్లో మన భూభాగాన్ని చైనా ఆక్రమించిందన్న విమర్శలను కాంగ్రెస్ చేసింది. మొన్నటికి మొన్న మోడీపై పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలను దేశం ముక్తకంఠంతో ఖండించింది. ఇప్పుడు సరిహద్దుల్లో జరుగుతున్న చర్యలపైనా సైన్యానికి మద్దతుగా, చైనా, పాక్‌లకు వ్యతిరేకంగానే మన సవాళ్లు ఉండాలి. అంతేగాని ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా సైన్యాన్ని విమర్శించడమే అవుతుంది. ఓ వైపు భద్రతా బలగాలు, ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తా మని చెబుతూనే హస్తం పార్టీ అడపాదడపా తన అసలు రంగును బయటపెట్టుకుంటున్న తీరు సరికాదు. విమర్శలకు కూడా ఓ హద్దుండాలి. ఇది సైనిక బలగాల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేదిగా ఉంది. అధికారం లో ఉన్నా..విపక్షంలో ఉన్నా పార్టీలు జాతి ఐక్యత, సరిహద్దుల విషయంలో జాగ్రత్తగా మాట్లాడడం నేర్చు కోవాలి. రాజకీయాలు వేరు..దేశ భద్రత వేరని పార్టీలనేతలు గుర్తించాలి. ముంబై దాడులే కావచ్చు... పార్లమెంట్‌పై ఉగ్రదాడి కావచ్చు... వూరి నరమేధం కావచ్చు... పుల్వామా దాడి కావచ్చు.. సరిహద్దుల్లో దాడులు కావచ్చు..ఏ విషయంలో అయినా చైనా,పాక్‌లకు గట్టి బుద్ధి చెప్పేలా భారత్ బలగాలు ఎప్పటి కప్పుడు తిప్పికొడుతూనే ఉన్నాయి. మనలో విభేదాలను దీనిని అలుసుగా తీసుకుని పాక్ లేదా చైనాలు దూకుడుగా ప్రవర్తించే ప్రమాదాన్ని గుర్తించాలి. సరిహద్దుల్లో మన సైనికులు ఎందరో వారి జీవితాలను త్యాగంచేసి పోరాడుతున్నారు. ఒకవైపు చైనా మరోవైపు పాక్ కయ్యానికి కాలుదువ్వుతోంది. నిరంతరంగా వీరితో మన దళాలు పోరాడుతున్నాయి. ఈ క్రమంలో రాహుల్ గాంధీ పదేపదే దీనిని ప్రస్తావించడం, తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా దీనిని రాజకీయం చేయాలని చూసారు. నిజానికి సర్జికల్ స్ట్రయిక్స్ జరిపాక సైన్యానికి స్వేచ్ఛను ఇచ్చారు. ఆ తరవాతనే సరిహద్దుల్లో ఇప్పుడు బారత్ గట్టిగా పోరాడగలుగుతోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతలో మన బలగాలు నిత్యం పోరాడుతున్నాయి. వారి జీవితాలను ఆత్మాహుతి చేస్తున్నాయి. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో భారత్ వ్యతిరేక ప్రకటనలు పాక్ ప్రేరేపిత సంస్థల నుంచే వస్తున్నాయి. ఈ క్రమంలో ఇటీవలి చైనా సరిహద్దు ఘటనల ఆధారంగా ఇకపోతే విపక్ష పార్టీల ఆరోపణలు కేవలం రాజకీయం కాక మరోటి కాదు. ఇది చైనాకు కలసివచ్చే అంశంగా చూడాలి. ఇటీవల భారత్ వ్యతిరేకతకు పాల్పడుతున్న అనేక యూట్యూబ్ ఛానళ్లను కూడా నిషేధించిన విషయం ఇక్కడ గమనించాలి. సరిహద్దు విషయంలో సైన్యానిదే తుది నిర్ణయంగా ఉంటుంది. అక్కడ ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదు. దానిని ఆధారంగా చేసుకుని విపక్షాలు మాట్లాడాలి. లేకుంటే అది భారత వ్యతిరేక శక్తులకు ఆజ్యం పోసేదే తప్ప మరోటి కాదు. 947, 1965, 1971 నాటి యుద్ధాల్లో కూడా మన సైనికులు వీరోచితంగా పోరాడి పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పిన విషయాన్ని మరువరాదు. వీరజవాన్ల త్యాగాలు వృథాగా పోవని మనమంతా ప్రతిన చేయాలి. ఇప్పుడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండవచ్చు..గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండ వచ్చు.. భద్రతపై రాజీపడ్డారని అనలేం. అలాగే మనమంతా ఒక్కటే అన్న సంకేతం ఇవ్వాలి. సర్జికల్ స్ట్రయిక్స్ జరిగాయా..జరిగితే రుజువేదని గతంలో కెసిఆర్ ప్రశ్నించడం ద్వారా దేశ బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసే



ప్రయత్నం చేశారు. పుల్వామా ఉగ్రవాద దాడి తరవాత భారత సైన్యం దుందుడుకు, దుస్సా హస చర్యలకు దిగడానికి వెనకాడడం లేదు. సైనిక పరంగా జవాబివ్వాల్సిన చోట ఎక్కడా మన బలగాలు వెనక్కి తగ్గడం లేదు. భారత సైన్యానికి ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛనిస్తున్నట్లు ప్రకటించడం తెలిసిందే. పుల్వామా ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్ హస్తం లేదనీ, భారత్‌లోనే ఆ దాడికి కుట్ర పన్ని అమలు చేశారని పాక్ వాదించడం ద్వారా తప్పించుకునే ప్రయత్నాలుచేసింది. అలాగే సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత కూడా ఇలాంటి బుకాయింపులే పాక్ నుంచి వచ్చాయి. కానీ అభినవ్ బింద్రా పట్టుబడ్డ తీరు తరవాతి పరిణామాలు మనకు తెలిసిందే. పుల్వామా ఘటన తరవాత దేశమంతటా అసువులు కోల్పోయిన జవాన్లకు సానుభూతి వెల్లువ మాత్రమే కాదు, కశ్మీర్‌లో ఉగ్రవాదుల పట్ల, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ పట్ల తీవ్ర వ్యతిరేకత కూడా పెల్లుబికింది. ఆక్రమిత కశ్మీర్‌పై భారత సైన్యం దాడి చేస్తుందని, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేస్తుందని, మసూద్ అజర్ లాంటి ఉగ్రవాదులను హతమారుస్తుందని రకరకాల అంచనాలు ప్రచారం అయ్యాయి. అయితే అంతర్జాతీయంగా ఉన్న ఒత్తిళ్లను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. సీమాంతర ఉగ్రవాదాన్ని అనేక సందర్భాల్లో విమర్శించి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అసమర్థ వ్యాఖ్యలు చేయడం సరికాదు. పుల్వామా, కార్గిల్ రెండూ పాకిస్థాన్ ప్రేరేపిత ఘటనలే అన్నది ముమ్మాటికి నిజం. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ నరేంద్రమోదీ కశ్మీర్ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలు అక్కడ ప్రజాస్వామ్య వాతావరణం ఏర్పడేందుకు, మానవీయ విలువలు ఏర్పడేందుకు, కశ్మీరీలను మనలో కలుపుకునేందుకు దోహదం చేసాయి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పెద్ద విజయాన్ని సాధించాం. అక్కడ తన్ని తరిమివేయబడ్డ కాశ్మీర్ పండిట్లకు ఆదరణ దక్కింది. వారిలో ధైర్యం వచ్చింది. ఉగ్రవాద చర్యలను అరికట్టే కార్యక్రమాలు ముమ్మరం అయ్యాయి. ఈ క్రమంలో దేశభద్రతా చర్యల విషయంలో మనమంతా సంయమనంతో విమర్శలు చేయాలి. మన ప్రకటనలు పాక్‌కు,చైనాకు ఉప్పందించేలా ఉండరాదు. రాజకీయపార్టీలు దీనిని గుర్తెరిగి మసులకుంటే మంచిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## చెట్టు వేసిన శిక్ష!!

కమలాపురం నుండి సుగంధరాజు రాజపురం పెళ్లికి వెళ్లాడు.వివాహ భోజనం తరువాత ఇంటి ముఖం పట్టాడు. వంటకాలు ఏమి రుచిగా లేవు. రుసు రుస లాడుతూ, ఇంటికి వెళుతున్నాడు.

ఎండ జాస్తీగా ఉంది.దాపున ఉండే చెరువులో దిగి ముఖం కడుక్కున్నాడు. గట్టున ఉన్న చెట్టుకు చేరాడు. కాస్సేపు విశ్రాంతి తీసుకోవాలని కూర్చు న్నాడు. సుగంధరాజు పైకి చూశాడు. ఎండ నెత్తిన పడుతుంది.

"ఇది మామిడి చెట్టులా కనబడుతుంది. కాస్తా నీడ ఇచ్చిన బాగుండేది."అనుకున్నాడు.

అంతలోనే కొమ్మ తన దిశగా వచ్చి నీడ నిచ్చింది. సుగంధరాజు



విశ్రాంతి తీసుకున్నాడు. తరువాత లేచి చెట్టుకు ఉన్న మామిడిపండ్లు చూశాడు. పండ్లు బాగా కనిపిస్తున్నాయి. "ఒక్క పండైన తింటే బాగున్ను." అనుకున్నాడు.

మామిడి చెట్టు చిగురు కొమ్మ తన ముందు వాలింది. కొమ్మన ఒక పండు ఉంది. ఆ పండును కోసి, "ఈ పండు తీయగా ఉంటుందో పుల్లగా ఉంటుందో", అని ఆలోచిస్తున్నాడు. అయిన"తినబోవు పాకంబు రుచియడుగనేలా!"అనుకుంటూ మామిడి పండు తిన్నాడుబీ చాలా కమ్మగా ఉంది.

సుగంధ రాజుకి నాలుగు పండ్లు ఇంటికి తీసుకు వెళ్లాలని అనిపించింది.ప్రక్కనున్న రాళ్లకుప్పలో రాళ్లు తీసి విసిరాడు. నాలుగు పళు రాలాయి. వాటిని తీసుకొని సుగంధ రాజు ఇంటికి బయలుదేరాడు.

కొంచెం దూరం పోయేసరికి మరో చెట్టు కనిపించింది.

"ఏమిటా! చెట్టు"అనుకుంటూ, దగ్గరకు వెళ్లి చూసాడుబీసుగంధ రాజు. అదీ ముళ్ళతో నిండిన బలుసు చెట్టు.

"ఛీ!ఛీ!... దీని నిండా ముల్లే, దీని ముఖం చూడ కూడదు."అని కసరుకుంటు అన్నాడు.

" నిజమా!"అంటూ తుమ్మ చెట్టు అడిగింది.

"నిజమే కాదంటే ఏమిటి? నీ చెట్టు నిండా ముళ్లే ఉంటాయి. ఎందుకు పనికిరావు. ఇతరులకు బాధ పెట్టడానికే?"అన్నాడు.

"అయ్యా!నీ సంగతేంటి?"అంటూ తుమ్మ చెట్టు అడిగింది.

"నేను మనిషిని,పరులకు ఒకింత సహాయ పడగలను. నా మంచితనం నీకు ఎలా వస్తుంది.ముండ్ల చెట్టువు నీవు!నీ దగ్గరకు ఎవరు చేరరు,చాలు!చాలు!"అంటూ హేళన చేసాడు.

"చేతగాని వాడే,తన గురించి గొప్పలు చెప్పుకుంటూంటాడు కదా!"

"నువ్వేం,మనిషివి. నీడ నిచ్చిన చెట్టును,నీకు ఫలము కావాలంటే, కమ్మనైనన పండును తినమంటూ ఇచ్చింది. అటువంటి చెట్టును రాళ్లతో కొట్టావు. నీకంటే విశ్వాసఘాతకుడు ఎవరు ఉంటారు?."అంటూ తుమ్మ చెట్టు మండిపడింది .

సుగంధరాజు కాస్త ఆలోచించాడు. "అవును, ఈ చెట్టు ఇది చెప్పింది నిజమే కదా!" అనుకుంటూ మనసులో బాధపడ్డాడు.

"పశ్చాత్తాపమునకు మించిన శిక్ష లేదు కదా!""ఓ తుమ్మచెట్టా!నేనూ చేసిన తప్పుకు తగిన శిక్ష అనుభవించడానికి సిద్ధమే. ఆ శిక్ష ఏదో నువ్వే చెప్పాలి."అంటూ బతిమాలాడు సుగంధరాజు.

"వేయి మొక్కలు నాటి, వాటిని పెంచండి."అంది తుమ్మ చెట్టు.

"వెయ్యి మొక్కలా! నా వశం కాదు. ఇంకేదైనా శిక్ష చెప్పు."అంటూ వినయంగా అడుగుతూ చేతులు కట్టుకున్నాడు.

తుమ్మ చెట్టు కాస్తా వెనుక ముందు ఆలోచించి,"సరే నూరు మొక్కల్ని నాటీ వాటిని పెంచి పెద్ద చెయ్

నీకు పాప పరిహారం అవుతుంది."అని తుమ్మ చెట్టు చెప్పింది. ఆ మాటలు విన్న సుగంధరాజు సంతో షంతో ఆ పాప పరిహార శిక్షను అంగీకరించాడు.

అతడు అలా నూరు చెట్లను పెంచడమే గాక ఇంకా అనేక చెట్లను పెంచి, జనం మన్ననలు పొందాడు.


-బెహరా ఉమామహేశ్వరరావు. పార్వతీపురం
92900 61336.

# ఎన్జీవో ముసుగులో అక్రమాల ప్రచారం

## సొంతానికి నిధుల దుర్వినియోగం

## స్వతంత్ర వ్యవస్థ పర్యవేక్షణకు డిమాండ్

**న్యూఢిల్లీ,డిసెంబర్28:** విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ) మరింత పదను కానుంది. నిధుల దుర్వినియోగం, మతమార్పిళ్లు తదితర కారణాలతో దీనిని పటిష్టం చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్నందుకు 20వేల ఎన్జీవోలకు కేంద్రప్రభుత్వం సంబంధిత లైసెన్సులు




రద్దుచేసింది. కొన్ని ఎన్జీవో సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయన్నది వాస్తవం. అక్రమాలకు విదేశీ నిధులతో పాల్పడే వారి పీక నొక్కాల్సిందే.నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటినుంచి కొనసాగిన ఈ తీరుతో దేశంలో ప్రస్తుతం 13వేల ఎన్జీవోలకు మాత్రమే విదేశీ నిధులు అందుకొనే అర్హత మిగిలింది. ఎన్జీవోల పనితీరు, లావాదేవీలకు సంబంధించి ఏడాదికాలంగా జరుగుతున్న సమీక్ష ఇంకా కొనసాగుతోంది.

భారతదేశపు ఎఫ్‌సీఆర్‌ఏ చట్టం అంతర్జాతీయ ప్రమాణాలకు పూర్తి భిన్నంగా, అత్యంత అమానవీయంగా ఉన్నదన్నది విమర్శ. దీనిని రద్దుచేసి ఎన్జీవోల సర్వవ్యవహారాలనూ నియంత్రించడానికి బార్‌కౌన్సిల్ తరహాలో ఒక జాతీయస్థాయి స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలని అంటున్నారు. మూలవాసుల సమస్యలు, పర్యావరణం సహా ప్రభుత్వాలు బేఖాతరుచేస్తున్న పలు ప్రధాన సమస్యలను స్వచ్ఛందసంస్థలే నెత్తికెత్తుకుంటున్నాయి. మత మార్పిళ్ళ కోసం, మత ఉద్రిక్తతల కోసం, ప్రభుత్వంపై విరుచుకుపడటం కోసం విదేశాల్లోని కొన్ని సంస్థల నుంచి ఈదేశంలోని కొన్ని ఎన్జీవోలకు భారీ విరాళాలు అందుతున్నా యంటూ నిఘావర్గాలు హెచ్చరించినట్టు సమాచారం. పౌరసమాజం నుంచి కొందరు ప్రముఖులు ఖండిస్తూ ప్రకటనలు చేశారు. ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సులు రద్దుచేయడంలోనూ, రెన్యువల్ చేయకపోవడంలోనూ అనుసరిస్తున్న పద్ధతులు పారదర్శకంగా లేనందుకు జాతీయ మానవహక్కుల సంస్థ ప్రభుత్వానికి నోటీసు కూడా జారీ చేసింది. అయితే, ప్రభుత్వం వీటన్నింటినీ బేఖాతరు చేస్తూ ముందుకు పోతున్నది. ఎఫ్‌సీఆర్‌ఏ ప్రభుత్వం చేతిలో ఉన్న అత్యంత బలమైన ఆయుధం. 1976లో ఇందిరాగాంధీ ఈ చట్టాన్ని చేసినప్పుడు అందులో రాజకీయపార్టీలూ, న్యాయమూర్తులు, ఎంపీలు ఉన్నారు. ప్రచ్ఛన్నయుద్ధ కాలం కనుక దేశీయ వ్యవహారాల్లోనూ, రాజకీయా ల్లోనూ విదేశీహస్తం లేకుండా చూడడం దీని లక్ష్యం. అనంతరం ఆర్థిక సంస్కరణల పేరిట ఈ విదేశీ హస్తంతో చేతులు కలిపాం. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న బహుళజాతి సంస్థ 'వేదాంత' దేశీయ విభాగం నుంచి విరాళాలు అందుకున్నందుకు 2014లో ఢిల్లీ హైకోర్టు కాంగ్రెస్, బీజేపీలను పడచీవాట్లు పెట్టింది. ప్రభుత్వాన్నీ, ఎన్నికల సంఘాన్నీ చర్యలు తీసుకోమన్నది. చర్యలు లేకపోగా, 2010 నాటి చట్టాన్ని తమకనుగుణంగా గత ఏడాది సవరించింది. దీంతో రాజకీయ పార్టీలకు దేశీమార్గాల ద్వారా భారీగా విదేశీనిధులు అందుకొనేందుకు మార్గం సులభమైంది. ఇందిరాగాంధీ చట్టానికి కాంగ్రెస్ ప్రభుత్వం 2010లో చేసిన సవరణల కారణంగా ఎన్జీవోలపై ప్రభుత్వం విరుచుకుపడటానికి వీలు కలిగింది. జీవితకాలపు లైసెన్సు స్థానంలో ఐదేళ్ళకోమారు రెన్యువల్ చేసుకోవాలన్న నిబంధన వచ్చింది. ఇందువల్ల, ప్రభుత్వం ఇప్పుడు ఏ చర్యా తీసుకోకుండానే పదివేల లైసెన్సులను మురగ బెట్టేందుకు వీలుకలిగింది. విదేశీనిధుల్లో యాభైశాతం కంటే ఎక్కువ నిర్వహణకు వాడకూడదన్న నియమం అనేక సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడానికీ వీలు కల్పించింది. ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సుల రద్దుజాబితాలో తీస్తా సెతల్వాద్, షబ్నమ్ హష్మీకి చెందిన సంస్థలతో పాటు ప్రముఖ న్యాయవాది ఇందిరా జైసింగ్ సంస్థ కూడా ఇటీవలే వచ్చిచేరింది.

నవ్‌సర్జన్‌ట్రస్టు విదేశాల్లో భారత ప్రభుత్వాన్ని దళిత వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నదని నిఘావర్గాలు సమాచారం ఇవ్వడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతుండగా, ఆ సంస్థ ఫేస్‌బుక్ పేజీలో ఇతరులు చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వం ఆధారంగా చేసుకొన్నట్టు సామాజిక కార్యకర్తల ఆరోపణ. సేకరించిన విదేశీ విరాళాల్లో యాభైశాతానికి మించిన మొత్తాన్ని సంస్థ నిర్వహణకు ఖర్చుచేసిన ఆరోపణపై ఈ నెలారంభంలో తీస్తాసెతల్వాద్‌కు చెందిన రెండు ఎన్జీవోలకూ ప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సులు రద్దుచేసింది. ఇవి పాలకులు అనాదిగా చేస్తున్న ఆరోపణలే తప్ప కొత్తవేమీ కాదనీ, అసలు కారణం గుజరాత్ మారణ కాండ కేసుల్లో తీస్తాసెతల్వాద్ క్రియాశీలకంగా పనిచేయడమేనని ఆమె వాదన.

# సినీ సరస్వతీ ప్రియ పుత్రుడు...పింగళి నాగేంద్రుడు

## డిసెంబర్ 29...పింగళి నాగేంద్రరావు జయంతి

పింగళి నాగేంద్రరావు ... తెలుగు సినిమా రంగంతో విడదీయరాని బంధం, సంబంధం అనుబంధం ఉన్న గొప్ప రచయిత.

తెలుగు సినిమా రచయిత మాత్రమే కాదు. పాత్రికేయుడు, నాటక రచయిత కూడా. కృష్ణా పత్రిక, శారద పత్రికల్లో ఆయన ఉపసంపాదకుడుగా పనిచేసాడు. వింధ్య రాణి, నా రాజు, జేబున్నీసా, మేవాడు రాజ్య పతనం, క్షాత్ర హిందు, నా కుటుంబం, గమ్మత్తు చావు తదితర నాటకాలు ఆయన రాసినవే. అయన ఒక రచయితగా తెలుగు సినీ రంగానికి చేసిన సేవ మరిచి పోలేనిది. సినిమా సంభాషణలలో కొత్త హాస్య పదాలు సినిమాలలో కొత్త పాత్రలు సృష్టించి మరెన్నో ప్రయోగాలు చేసి సినీ సాహిత్య స్వరూపాన్ని మార్చివేసిన సినీ సరస్వతీ పుత్రుడు. జానపదమైనా, పౌరాణికమైనా, సాంఘికమైనా జానపదులు



సైతం మెచ్చే సరళభాషను ఉపయోగించిన సినీ ఆదికవి. "సాహసం శాయరా డింభకా", "చూపులు కలిసిన శుభవేళ", "లాహిరి లాహిరి లాహిరిలో", "అహ నా పెళ్ళంట" వంటి సినిమాల పేర్లు పింగళి పాటల్లోనుంచి తీసుకున్నవే. 1939లో తీసిన గుణ సుందరి సినిమాలో పింగళి రాసిన 'శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే' పాట నేటికీ మంగళ హారతిగా పాడుకోవడం వింటూనే ఉన్నాం.

పింగళి నాగేంద్రరావు 29 డిసెంబరు 1901న శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో జన్మించాడు. నాగేంద్రరావు తండ్రి గోపాలకృష్ణయ్య, తల్లి మహాలక్ష్మమ్మ.

పింగళి బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలోనే జరిగింది. పింగళి చిన్నతనంలోనే సాహిత్యంతోబాటు వృత్తి విద్యలను కూడా అధ్యయనం చేశారు. పింగళి లోని సాహిత్య పిపాసను గమనించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, మట్నూరి కృష్ణారావు పింగళిని ప్రోత్సహించారు. 1917లో పింగళి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా తీసుకున్నాడు. తరవాత మచిలీపట్నంలోనే కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశాడు. 1918లో ఖరగ్పూర్ రైల్వే వర్క్ షాపులో అప్రంటీసుగా చేరాడు. ప్రముఖ యోగా గురువు బులుసు రామజోగారావు ఉపన్యాసాలకు ప్రభావితుడై 1920లో రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసి పింగళి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు.ఆయన దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటీ) సభ్యుడిగా నమోదై ఉత్తర భారత దేశ మంతా పర్యటించి సబర్మతీ ఆశ్రమంలోచేరి బ్రహ్మచర్యం పాటించాలని నిర్ణయించుకుని జీవితాంతం బ్రహ్మచారిగా వుండిపోయాడు.


కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించాడు. అప్పుడే 'జన్మభూమి' అనే దేశభక్తి పద్యకావ్యాన్ని రచించారు. ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వాధికారులకు ఆగ్రహానికి గురై, పింగళి జైలు పాలు కావాల్సి వచ్చింది. విడుదలయ్యాక పట్టాభి సీతారామయ్య సలహా మేరకు 1923లో 'శారద' అనే పత్రికకు సహసంపాదకుడుగా చేరి తన సాహిత్య రచనా వ్యాసంగం మీద దృష్టి సారించాడు. అదే సమయంలో బెంగాలి నాటకకర్త డి.ఎల్.రాయ్ రచించిన 'మేవార్ పతన్', 'పాషాణి' నాటకాలను తెలుగులోకి అనువదించాడు. అనువాద నాటకాలు కృష్ణాపత్రికలో ధారావాహికలుగా వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో 'జేబున్నీసా', 'వింధ్యరాణి', 'నారాజు', 'క్షాత్రహిందూ', 'ఒకే కుటుంబం' వంటి నాటకాలను రాసి నాటక రచయితగా మంచి పేరు సంపాదించాడు. వాటిలో 'ఒకే కుటుంబం' నాటక రచనకు 1939లో నవ్యసాహితి సమితి సంస్థ ఉత్తమ నాటక రచనా బహుమతిని ప్రదానం చేసింది. విజయా సంస్థకు ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలం ఆస్థాన కవిగా భాసిల్లిన సాహిత్య వేత్త పింగళి.

1955లో మిస్సమ్మలో లీల పాడిన రావోయి చందమామ మా వింత గాథ వినుమా, ఏమిటో ఈ మాయ ఓ చల్లని రాజా వెన్నెల రాజా అనే పాటలు ఇప్పటికీ బహుళ వ్యాప్తంగా ఉన్నాయి. మిస్సమ్మ పాత్రకోసం పింగళి ఆత్మాభిమానం, పెంకితనం, తలబిరుసుతనంతో కూడిన సంభాషణలు రచించాడు.

పాండవుల వేషాలకు తగిన వారు దొరక లేదని, పాండవుల ప్రస్తావన అడుగడునా వస్తూనేవున్నా వారు తెరమీద కనపడకుండా పింగళి చిత్రకథను రూపొందించి హిట్ చేసిన పౌరాణిక సినిమా 'మాయాబజార్'. భారతీయ సినీ స్వర్ణోత్సవం సందర్భంగా సి ఎన్ ఎన్, ఐ బి ఎన్ సంస్థ వంద ఆల్ టైం గ్రేట్ భారతీయ సినిమాల గుర్తింపుకోసం సర్వే నిర్వహిస్తే, మాయాబజార్ సినిమా ప్రథమ స్థానంలో నిలిచింది. ఘటోత్కచ రాక్షస గణం లోని గురువు పేరును చినమయ అని నామకరణం చేశాడు. పింగళి... "మాయ" తెలుగు పదానికి 'బజార్' అనే ఉర్దూ పదం చేర్చి పౌరాణిక చిత్రానికి మకుటంగా పెట్టడం, ఎక్కడా 'బజార్' అనే పదాన్ని చిత్రంలో రానీయకుండా జాగ్రత్తపడడం పింగళి రచనా సామర్థ్యానికి ఉదాహరణ. ఈ సినిమా అద్భుత విజయాలను నమోదు చేసిన విషయం అవగతమే. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో యేకకాలంలో నిర్మించిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో సత్యపీఠం, ప్రియదర్శిని, తస్మదీయులు, దుష్టచతుష్టయము, జియ్యా, వీరతాళ్ళు, రత్నగింబళి, గిల్పం, శాకంబరీ దేవి ప్రసాదం వంటి కొత్త పదాలను పింగళి ప్రవేశపెట్టాడు. 'ఎవరూ కనిపెట్టకుండా మాటలెలా పుడతాయి' అంటుండే వారు. 'రసపట్టులో తర్కం కూడదు', 'భలే మామా భలే', 'ఇదే మన తక్షణ కర్తవ్యము' వంటి మాటల్ని కూడా ప్రయోగాత్మకంగా వాడగా, నేటికీ అవి వాడుకలో వుండటం విశేషం..

1958లో పింగళి నాగేంద్రరావు జయంతి సంస్థ కె.వి.రెడ్డి దర్శకత్వంలో నిర్మించిన 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రానికి, 1960 లో సారణీ వారి 'మహాకవి కాళిదాసు' సినిమాకి కథ, మాటలు, పాటలు సమకూర్చారు. 1959లో విజయావారి 'అప్పుచేసి పప్పుకూడు' సాంఘిక కామెడీ చిత్రానికి పాటలు మాత్రం రాశారు. 'మహాకవి కాళిదాసు' చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా రజత పతాకాన్ని పొందింది. తమిళంలోని 'జగదల్ ప్రతాపన్' చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయా సంస్థ 1961లో 'జగదేకవీరుని కథ' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో పౌరాణిక అంశాలను మేళవిస్తూ పింగళి ఈ చిత్రానికి నవరస భరితంగా రచన చేశారు..1962లోనే బి.ఎస్. రంగా నిర్మించిన 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రానికి కథ, మాటలు పాటలు పింగళి సమకూర్చారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి రజత పతకం దక్కింది. గుమ్మడి చలనచిత్ర జీవితంలో ఈ చిత్రం ఒక కలికి తురాయి. 1963లో కె.వి.రెడ్డి జయంతి పిక్చర్స్ బ్యానర్ మీద 'శ్రీకృష్ణార్జున యుద్ధం' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు పింగళి సమకూర్చాడు. అర్జునుడు వేసే వేషానికి సరదాగా 'అజిభీదఫపా స్వాములు' అని అర్జునుని వివిధ నామాలను గుర్తుచేస్తూ పేరు పెట్టాడు పింగళి.

'సి.ఐ.డి' (1965), రాజకోట రహస్యం' (1971) చిత్రానికి, 'శ్రీకృష్ణసత్య' (1971) చిత్రానికి పింగళి మాటలు, పాటలు సమకూర్చారు. ఎన్ టి ఆర్ 1977లో నిర్మించిన 'చాణక్య చంద్రగుప్త' సినిమాకు చివరి సారిగా పింగళి కథ, మాటలు సమకూర్చాడు. పింగళి నాగేంద్రరావు 1971 మే 6న కన్నుమూశాడు.




-ఆర్కె సంగనభట్ల
9440595494

# శబరి ఆలయం తాత్కాలికంగా మూసివేత

## 30న సాయంత్రం తెరుచుకోనున్న ఆలయం – 14న మకర విలక్కు పూజలకు ఏర్పాట్లు

పత్తణంతిట్ట,డిసెంబర్28: శబరిమల అయ్యప్ప సన్నిధానం తాత్కాలికంగా మూతపడింది. 41 రోజుల మండల పూజలు చేసిన తర్వాత.. తీర్థయాత్ర తొలి విడత ముగిసింది. ఆలయాన్ని తిరిగి ఈనెల 30న శుక్రవారం తెరుస్తారు. జనవరి 14న మకర విళక్కు పూజలు నిర్వహిస్తారు. అనంతరం జనవరి 20 న ఆలయాన్ని తిరిగి మూసేస్తారు. ఈ మేరకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మణికంఠునడిని దర్శించుకునేందుకు




భక్తులు తరలివచ్చారు. ప్రధాన అర్చకులు కందరారు రాజీవరు ఈ పూజలు నిర్వహించారు. కలశాభిషేకం, కలభాభిషేకం కార్యక్రమాలు చేపట్టారు. ఈ పూజలకు శబరిమల ట్రావెన్?కోర్ దేవస్థానం బోర్డు కీలక సభ్యులు సైతం హాజరయ్యారు. ఈ పూజతో.. 41రోజుల పాటు సాగే వార్షిక తీర్థయాత్ర సీజన్? తొలి విడత ముగిసింది. మూడురోజుల విరామం అనంతరం ఆలయాన్ని మళ్లీ తెరవనున్నారు. డిసెంబర్ 30న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని మకరవిళక్కు కార్యక్రమం కోసం తెరుస్తారు. దీంతో తీర్థయాత్ర రెండో విడత ప్రారంభం కానుంది. 2023 జనవరి 14న మకరవిళక్కు పూజలు నిర్వహిస్తారు. ఆ తర్వాత జనవరి 20న ఆలయాన్ని మళ్లీ మూసేస్తారు. దీంతో వార్షిక తీర్థయాత్ర సీజన్ ముగుస్తుంది. కాగా.. ఈ 41 రోజుల్లో 30 లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు కేరళ దేవాదాయ శాఖ మంత్రి రాధాకృష్ణన్ ప్రకటనలో తెలిపారు. మండల పూజల రోజుల్లో ఆలయానికి భారీగా ఆదాయం వచ్చింది. 39 రోజుల్లో రూ.222.98 కోట్లు వచ్చిందని దేవస్వోమ్ బోర్డ్ వెల్లడించింది. ప్రత్యేక పూజల సమయంలో శబరి గిరులు అయ్యప్ప నామస్మరణతో మారుమోగాయి.



## భాష్యం మృతికి రచయితల సంతాపం

కరీంనగర్, డిసెంబర్ 28 (ప్రజా మంటలు): పద్మశ్రీ, మహామహోపాధ్యాయ, కరీంనగర్ శ్రీ యజ్ఞ వరాహ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీ భాష్యం విజయ సారథి మృతికి కరీంనగర్ రచయితలు సుదర్శనం వేణుశ్రీ, కె ఎస్ అనంతాచర్య, సముద్రాల వేణు గోపాలచార్య, సంకేపల్లి నాగేంద్ర శర్మ, గోవర్ధన రాఘవాచారి తదితరులు ఆయన నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. భారత దేశంలో నే వంద గ్రంధాలు రాసిన సంస్కృత పండితులని నివాళి అర్పించారు. వేములవాడ దేవస్థానం అర్చకులు గోపన్నగరి శంకరయ్య, నాగన్న తదితరులు కరీంనగర్ నివాసానికి వచ్చి నివాళి అర్పించారు.

## దేశప్రజలను ఏకతాటిపైకి తెచ్చే యత్నం

**రాహుల్ జోడో యాత్ర లక్ష్యం: మణిశంకర్ అయ్యర్**

**న్యూఢిల్లీ,డిసెంబర్28(ప్రజామంటలు):** కాషాయ పార్టీ బిజెపిపై కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశాన్ని కులం, మతం, భాషా పరంగా బీజేపీ, ఆరెస్సెస్‌లు విభజించి విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. సంఘ్ పరివార్ కుట్రలకు వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారని మణిశంకర్ అయ్యర్ గుర్తుచేశారు. దేశాన్ని చీల్చేవారి కుయుక్తులకు వ్యతిరేకంగా మనమంతా పోరాడాలని అన్నారు. ముందుగా మనం భారత్‌లో ఐక్యతను తీసుకురావాలని ఆపై ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించాలని ఓ వార్తా ఛానెల్‌తో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు. విపక్ష పార్టీలన్నీ కలిసివస్తే ప్రధాని నరేంద్ర మోదీకి దీటైన సవాల్ విసరగలమని స్పష్టం చేశారు. తదుపరి సార్వత్రిక ఎన్నికల్లోగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఢిల్లీలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు భద్రతా ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందని కాంగ్రెస్ ఆరోపించింది. రాహుల్ యాత్రలో భద్రతా లోపంపై కాంగ్రెస్ బుధవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. జోడో యాత్రలో పాల్గొనే నేతలకు తగిన భద్రత కల్పించాలని కోరింది.

## జాగ్రత్తలు పాటిస్తే క్షయను నయం చేసుకోవచ్చు

**- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి**




**వనపర్తి,డిసెంబర్28(ప్రజామంటలు):** వైద్యుల సూచనలు, జాగ్రత్తలు పాటిస్తే క్షయ వ్యాధి నయం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లాలోని పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం 42 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు తన సొంత డబ్బులతో నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.వనపర్తి నియోజకవర్గంలో 385 మందికి గుడ్లు, నిత్యావసరాలుప్రతి నెలా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పంపిణీ చేస్తున్నామని వివరించారు. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగితేనే క్షయ వ్యాధి దూరమవుతుందని అన్నారు. మాంసం తింటేనే బలం వస్తుందనే అపోహలు మానుకోవాలని సూచించారు. కంది పప్పు, గుడ్డు, ఆకుకూరలలోనూ మాంసకృత్తులు ఉంటాయని వెల్లడించారు. ఆరు నెలల చికిత్స సమయంలో వ్యాధిగ్రస్తులు వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి నయం అవుతుందని అన్నారు. క్షయ సోకిందని భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నిత్యావసరాల కిట్ లో నెలకు 5 కిలోల సన్నబియ్యం, 2 కిలోల మంచినూనె, ఒక కిలో కందిపప్పు, 30 గుడ్లను అందజేస్తున్నామని అన్నారు.

## రాష్ట్ర డిజిపి ఎంపికపై ఉత్కంఠ

**ఐదుగురు సీనియర్లతో జాబితా పంపిన ప్రభుత్వం**

**హైదరాబాద్,డిసెంబర్28(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర కొత్త డీజీపీఎవరన్నది ఉత్కంఠగా మారింది. డీజీపీ రేసులో ఐదుగురు సీనియర్ అధికారులు ఉన్నారు. పోలీస్ బాస్‌గా ఎవరు వస్తారన్నది సిబ్బందిలో ఆసక్తికర చర్చగా మారింది. ప్రస్తుత డీజీపీ మహేందర్ రెడ్డి పదవీ కాలం ఈ నెల 31తో ముగుస్తుంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయి. దీంతో డీజీపీ నియామకంపై ఉత్కంఠత నెలకొంది. సీనియారిటీ ప్రాతిపదికన ఐగుదుగురు ఉన్నతాధికారుల పేర్లతో జాబితా ఇప్పటికే యూపీఎస్సీకి చేరింది. వారిలో ముగ్గురి పేర్లను సిఫారసు చేస్తూ రాష్ట్రానికి యూపీఎస్సీ సూచన చేయనుంది. అయితే డీజీపీ రేసులో 1990 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత ఏసీబీ డీజీ అంజనీ కుమార్ 1989 బ్యాచ్‌కు చెందిన హోంశాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ రవిగుప్తా రేసులో ఉన్నారు. వారితో పాటు మరో ముగ్గురు ఐపీఎస్‌లు పోటీపడుతున్నారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ జితేందర్, రాజీవ్ రతన్ కూడా రేసులో ఉన్నారు. ఈ ఐదుగురిలో డీజీపీ పోస్టు ఎవరికి దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది.




## ప్రముఖ కవి శ్రీభాష్య విజయసారథి కన్నుమూత

**సంస్కృతసాహిత్యానికి లోటని సిఎం కెసిఆర్ సంతాపం**

**హైదరాబాద్,డిసెంబర్28(ప్రజామంటలు):** మహాకవి, సుప్రసిద్ధ సంస్కృత భాషా పండితుడు, కరీంనగర్‌కు చెందిన పద్మశ్రీ శ్రీభాష్యం విజయ సారథి మృతి చెందారు. ఆయన పట్ల ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సంతాపం ప్రకటించారు. ఆయన మరణం దేశ సంస్కృత భాషా పాండిత్యానికి తీరని లోటని కేసీఆర్ పేర్కొన్నారు. శ్రీభాష్యం విజయసారథి సాహితీ సేవను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. కవిత్వ సృజనతో పాటు, రాగయుక్తంగా కవిత్వాలాపన చేయడంలో శ్రీభాష్యం గొప్ప ప్రతిభను ప్రదర్శించేవారని అన్నారు. వర్తమాన కవులకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని సీఎం తెలిపారు. కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజశారు.





# భక్తి మార్గంతోనే భగవంతుని అనుగ్రహం పొందవచ్చు

**- నంబి వేణుగోపాల ఆచార్య**

**అంబర్ పేట డిసెంబర్ 28( ప్రజా మంటలు):** భక్తి మార్గంతోనే భగవంతుని అనుగ్రహం పొందవచ్చని నంబి వేణుగోపాల ఆచార్య అన్నారు. అంబర్ పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో గత ఐదు రోజులుగా జగిత్యాల వాస్తవ్యులు నంబి వేణుగోపాల ఆచార్య చే శ్రీమత్ భాగవత సప్తాహం కొనసాగుచుండగా బుధవారం గజేంద్రమోక్షము, వామన చరిత్ర, ప్రహల్లాద చరిత్రల తో కూడిన ప్రవచనము భాగవత భక్తుల ను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా వాగ్దేవి ఆర్ట్స్ అకాడమీ నేతృత్వంలో చేగుమ్మ సంధ్యాపవన్ బృందముచే చిన్నారులు శ్రీ నర్తన, మహాలక్ష్మి, శ్రీమాన్విత ,భక్తి పూర్వక నృత్యాలు శుక్లాంబరధరం, మధుర నగరిలో, రారా మా ఇంటికి గీత నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నిత్య హెూమము, భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాల తో ఆద్యంతము వేదిక ఆధ్యాత్మికతను సంతరించుకుంది. సాయంత్రం దీపోత్సవం, పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పలువురు ప్రముఖులను శేష వస్త్రం, జ్ఞాపికలచే నంబి వేణుగోపాల ఆచార్య కరకములములచే సత్కరించారు.











## రిమ్స్‌ను మరింత పటిష్టం చేయాలి

**అవినీతి సిబ్బంది తీరుపై రోగుల్లో ఆందోళన**

**ఆదిలాబాద్,డిసెంబర్28(ప్రజామంటలు):**ఆదిలాబాద్‌లో ప్రతిష్టాత్మక రిమ్స్‌ను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. సౌకర్యాలు పెంచడంతో పాటు సేవలను విస్తృతం చేయాలని ఇక్కడికి వచ్చే రోగులు కోరుతున్నారు. అలాగే ఆస్పత్రిలో అక్రమాలకు కళ్లెం వేయాలని కోరుతున్నారు. ఇక్కడ అనాదిగా వైద్యం పేరిట లక్షలు స్వాహా చేస్తున్నా పట్టించుకునేవారే లేరన్న విమర్శలు బాహాటంగానే ఉన్నాయి. వివిధరకాల పరికరాలు, మందుల కొనుగోళ్లపై అదనంగా లక్షలు ఖర్చుచేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచితంగా నిర్వహించాల్సిన పరీక్షలకు కూడా అనధికారికంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఐసీయూలో ఉన్న రోగులకు ఆక్సిజన్ స్థాయి తెలుసు కోవడానికి ఒక్కో రోగి నుంచి రూ.450 తీసుకుంటున్నారు. ఉచితంగా చేయాల్సి ఉన్నా వంద చొప్పున వసూళ్లు చేయడంపై రోగులు విమర్శిస్తున్నారు. ఇలాంటి వాటిపై దృష్టి పెట్టాల్సి ఉంది.అక్రమాలపైన పాలకులు నిర్లక్ష్యం గానే వ్యవహరిస్తున్నారని, ఏ కలెక్టర్ వచ్చినా క్షేత్రస్థాయిలో లోతుగా అధ్యయనం చేయలేకపోతున్నారన్న ఆందోళన ప్రజల్లో ఉంది. అధికారులపైన ఎన్ని ఆరోపణలు వచ్చినా రాజకీయ అండదండలతో నెట్టుకొస్తున్నారు. ఇక్కడ సదుపాయలు పక్కన పెడితే ఆస్పత్రిలో అవినీతి తీరు ఏమాత్రం మారడంలేదన్న విమర్శలు ఉన్నాయి. మందుల కొనుగోళ్లతో పాటు ఆసుపత్రికి అవసరమైన ఇతర కొనుగోళ్లలోనూ అవినీతికే పెద్దపీట వేస్తున్నారు. ఇవన్నీ సరిపోవన్నట్లుగా రోగులకు ఉచితంగా అందించాల్సిన



సేవలను కూడా డబ్బులతో ముడిపెడిపెడుతున్నారు. అక్రమాలు బయటపడ్డా అధికారులపైన చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు వెనుకాడుతున్నారు. 500పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో 700 పడకలు వరకు అందుబాటులో ఉన్నాయి. రోగులకు అవసరమయ్యే మందులను సెంట్రల్ డ్రగ్‌స్టోర్ నుంచి సరఫరా చేస్తారు. అత్యవసరమైన మందుల కొనుగోళ్లు టెండర్ ద్వారా జరుపుతారు. వీటి కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. చిన్న జిల్లాగా విడిపోయినా.. అధికారులు మారినా అదే తీరు కొనసాగుతోంది.

## కాంగ్రెస్‌తోనే దేశానికి స్వాతంత్ర్యం

**దేశాభివృద్ధికి బాటలు వేసిన పార్టీ కాంగ్రెస్**

**మధిర పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన భట్టి**

**ఖమ్మం,డిసెంబర్28(ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీతోనే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 138వ పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మధిరలో కేక్ కట్ చేసి కార్యకర్తల మధ్య సంబరాలను నిర్వహించారు. మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. దేశ స్వాతంత్రంతో పాటు సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను తొలిగించటానికి పోరాటం చేసి సాధించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం





చేయడానికి డాక్టర్.బి. ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో రాత పూర్వకంగా రాజ్యంగాన్ని రూపొందించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన భారత రాజ్యాంగం వల్ల దేశంలో ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో పాటు ఎలాంటి హింస ఇబ్బంది లేకుండా సహజసిద్ధంగా అధికార మార్పిడి జరుగుతున్నదని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండటమే ఇందుకు కారణం అన్నారు. భారతదేశంతో పాటు స్వాతంత్రం వచ్చిన పాకిస్తాన్ లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పటిష్టంగా లేకపోవడంతో ఎన్నికలలో గెలిచిన ప్రభుత్వాలను అక్కడ ఆర్మీ కూలదోస్తున్నదన్నారు. అనేకమార్లు ఆ దేశ అధ్యక్షులను అరెస్టులు చేసి నిర్బంధించడం ఉరి తీయడం, కాల్చి చంపడం లాంటి దుర్ఘటనలకు అక్కడి ప్రజాస్వామ్యం రాజ్యాంగం పటిష్టంగా లేకపోవడమేనని అన్నారు. సమాజంలో చర్చలు, శాంతియుత భావం ద్వారానే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పి, అలాంటి మార్గాలను చూపెట్టి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. బారతదేశంలో నిర్వహించిన అనేక ఉద్యమాల్లో ఏ రోజు కూడా హింసను ప్రోత్సహించని ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. గణతంత్ర, స్వాతంత్ర, లౌకికవాద, సామ్యవాద, సర్వసత్తాక భారతదేశాన్ని రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేసుకుని ఫెడరల్ స్ఫూర్తిని కాంగ్రెస్ కొనసాగించిందని అన్నారు. అనేక మతాలు, కులాలు, రాష్ట్రలుగా ఉన్న ఈ ప్రజాస్వామ్య దేశంలో అందరు కలిసి కట్టుగా ఉండే జీవన విధానాన్ని నిర్మించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ప్రపంచంలో యుద్ధాలు చేసుకుంటున్న దేశాలు మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం, గాంధేయవాదం, శాంతి వైపు చూస్తున్నాయని అందుకు మనమంతా గర్వపడాలన్నారు. మహాత్మాగాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతంతోనే నేడు దేశాల మధ్య జరిగే యుద్ధాలు శాంతియుతంగా పరిష్కారం అవుతున్నాయి. పేదలు అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం. దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధి కోసం పంచవర్ష ప్రణాళికలు, మిశ్రమ ఆర్థిక విధానాలు, ప్లానింగ్ కమిషన్ తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేసిందని భట్టిగుర్తు చేశారు.

## ప్రధాని మోడీ తల్లి హీరాబెన్‌కు అస్వస్థత

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

**అహ్మదాబాద్,డిసెంబర్28(ప్రజామంటలు):** ప్రధాని నరేంద్ర మోదీ తల్లి హీరాబెన్ మోదీ అనారోగ్యానికి గురయ్యారు. ఆమెను హుటాహుటిన అహ్మదాబాద్‌లోని యూఎన్ మెహతా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం హీరాబెన్‌కు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తల్లి ఆరోగ్య వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అహ్మదాబాద్ వెళ్లే అవకాశముంది. ఈ నేపథ్యంలో గుజరాత్ పోలీసులు అప్రమత్తమయ్యారు. నగరవ్యాప్తంగా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. హీరాబెన్ వయస్సు ప్రస్తుతం 100 ఏండ్లు. ప్రస్తుతం ఆమె గాంధీనగర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ తమ్ముడు పంకజ్‌భాయ్‌తో కలిసి బృందావన్ బంగ్లాస్-2, రైసన్, గాంధీనగర్‌లో నివసిస్తున్నారు. అయితే ప్రస్తుతం హీరాబెన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు డాక్టర్లు హెల్త్ బుటిలెన్ రిలీజ్ చేశారు. హీరాబెన్ మోడీ ఈ ఏడాది జూన్‌లో 99వ సంవత్సరంలో అడుగుపెట్టారు. గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యేలు దర్శనాబెన్ వాఘేలా, కౌశిక్ జైన్‌లు హుటాహుటిన హాస్పిటల్‌కు చేరుకున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇటీవలే తల్లి హీరా బెన్‌ను కలిశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుజరాత్ వెళ్లిన ఆయన తల్లిని కలిశారు. ఆమెతో కలిసి టీ తాగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవలే మోడీ సోదరుడు, కుటుంబ సభ్యులు కర్నాటక మైసూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డారు.

## హైకోర్టులో రోహిత్ రెడ్డికి ఎదురుదెబ్బ

**ఇడి దర్యాప్తుపై స్టేకు నిరాకరణ**

**హైదరాబాద్,డిసెంబర్28(ప్రజామంటలు):** ఫాంహౌస్ కేసులో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. ఈడీ దర్యాప్తుపై స్టే ఇవ్వాలన్న రోహిత్ రెడ్డి అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ కేసులో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. కేసు తదుపరి విచారణను 5వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం.. ఆ లోగా ఈడీ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఫాం హౌస్ కేసుకు సంబంధించి ఈడీ, రోహిత్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. మంగళవారం విచారణకు రావాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి నోటీసులు ఇచ్చినా ఆయన గైర్హాజరయ్యారని ఈడీ కోర్టుకు తెలిపింది. దీంతో ఈ నెల 30న విచారణకు రావాలని మరోసారి నోటీసులు పంపినట్లు ఈడీ తరఫు న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. రోహిత్ రెడ్డి తరఫున వాదనలు వినిపించిన లాయర్ తన క్లయింటు రెండుసార్లు ఈడీ విచారణకు హాజరయ్యారని న్యాయమూర్తికి చెప్పింది. సమన్లలో ఈడీ అడిగిన అన్ని వివరాలు సమర్పించినట్లు చెప్పారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఈడీకి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 5వ తేదీకి వాయిదా వేసింది.

## నకిలీలపై అప్రమత్తత అవసరం

**కొన్న వస్తువులకు రషీదు తప్పనిసరి**

**కరీంనగర్,డిసెంబర్28(ప్రజామంటలు):** వినియోగదారుడు తాము కొనుగోలు చేసే ప్రతి వస్తువును నిశితంగా పరిశీలించి, ప్రతి వస్తువుకు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా తూనికలు కొలతల అధికారి కె.విజయసారథి సూచించారు. అప్పుడే నకిలీలపై లేదా ఇతరత్రా అమ్మకాలపై చర్యలు తీసుకునే అవకావం వస్తుందని అన్నారు. వినియోగదారుడు మోసపోయినట్లు గుర్తిస్తే వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చునన్నారు. ప్రతి వస్తువు లేదా ఉత్పత్తులకు సంబంధించిన కొనుగోళ్లకు రశీదు తప్పకుండా తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన వస్తువులకు రశీదులు ఉంటే మోసాలు జరిగినప్పుడు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందన్నారు. రశీదులు తీసుకోకుండా వస్తువులను కొనుగోలు చేయడం అంటే మోసపూరిత వ్యాపారాలను ప్రోత్సహించడమేనన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలు కలిగి ఉండాలన్నారు. మానవ సంబంధాలను తమ పిల్లలకు నేర్పించాలన్నారు. వ్యాపారులు నాణ్యత లేని వస్తువులను రశీదులు లేకుండా వినియోగదారులకు అందించి మోసం చేస్తారన్నారు.

## ఉపాధ్యాయుల టిఎల్ఎం మేళా కార్యక్రమం ప్రారంభించిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల 28 డిసెంబర్ (ప్రజామంటలు):** సాయిరాం నగర్ ప్రాంతంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీక్లీ బజార్ నందు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల







టిఎల్ఎం మేళ కార్యక్రమంను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుగ్గిళ్ళ హరీష్, మండల విద్యాధికారి గాయత్రి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ఆఫీసర్ అనిత, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ రామానుజం, లతీఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు అయిల్నేని నరేందర్ రావు, తుంగూరి సురేష్, నసీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్యమేళాలో వెంకిర్యాలకు అవార్డులు

**జనగామ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** జనగామ మండలం గానుగుపహాడ్ కాంప్లెక్స్ పరిదీలోని ప్రాథమిక పాఠశాల వెంకిర్యాలకు మండల స్థాయిలో గణితంలో లలితా టీచర్, ఇంగ్లీష్ లో విద్యారాణి టీచర్ కు మండలం స్థాయిలో జరిగిన




కృత్యమేళాలో అవార్డును డియివో రాము, ఎయంవో శ్రీనివాస్, నోడల్ అధికారి సత్యనారాయణ అందించారు. ఈ అవార్డులు లభించినందుకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి. రాజేందర్, పాఠశాల హెడ్ మాస్టర్ దూడల రమేష్, గ్రామసర్పంచ్ కీర్తి లక్ష్మీనర్సయ్య, విద్యాకమిటి చైర్మన్ తాళ్లపల్లి అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు వి. స్రవంతి, జగదాంబ తదితరులు అభినందించారు.

## నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**భవిష్యత్ తరాలకు వీలుగా గ్రంథాలయ నిర్మాణం**

**ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్**

**జగిత్యాల డిసెంబర్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ చైర్పెర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి చంద్ర శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా







కేంద్రంలో జిల్లా గ్రంథాలయ కార్యాలయం నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పెర్సన్ మాట్లాడుతూ.... గ్రంథాలయ కార్యాలయం నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. గ్రంథాలయ కార్యాలయ నిర్మాణంలో మొరం నాసిరకంగా అధికారులు చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవకతవకలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు వీలుగా నిర్మాణం చేపట్టి త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చే దిశగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.... జిల్లాలో గ్రంథాలయ కార్యాలయంలో మెరుగైన సదుపాయాలు కల్పించి వాటి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ డా. నరేష్, డిఇ రాజేశ్వర్, నాయకులు ఒద్ది రాంమోహన్, వర్క్ ఇన్స్పెక్టర్ అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న 'అరుదైన గొల్లభామ'

**సికింద్రాబాద్ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** ఒక్కప్పుడు గొల్లభామ రెండువేల నాలుగు వందలకు పైగా రకాలు, నాలుగు వందల ముప్పయి జాతులు, పదిహేను కుటుంబాలతో ప్రపంచవ్యాప్తంగా సమశీతోష్ణ, ఉష్ణమండల ప్రాంతాలలో ఉండేవి. ఎక్కువ రకాలు మాంటీడై కుటుంబంలో ఉన్నాయి. గొల్లభామను ఇంగ్లీష్ లో మాంటిస్ అంటారు. ఎందుకంటే ఇవి తన కాళ్ళు ప్రార్థిస్తున్నట్లుగా మడతపెట్టిన భంగిమలో ఉంటుంది. అయితే ఇవి ఇతర జీవులపై దాడి చేసేందుకు సన్నద్ధంగా తన కాళ్ళను ఉంచుకుంటుదనే సూచనగా గ్రామీణ శబ్దవ్యుత్పత్తిలో ఉపయోగిస్తారు. వీటి సంతతి రావడం కూడా చాల విచిత్రంగా ఉంటుంది. మగ గొల్లభామతో సంబంధం లేకుండా ఆడ గొల్లబామ గుడ్లను పెడుతుంది. అవి అన్ని ఆడ గొల్లభామలుగానే జన్మిస్తాయి. మగ గొల్లబామ కలిస్తే మాత్రం అన్ని మగ గొల్లభామలు పుడతాయి. చాల సందర్భాలలో గొల్లభామ, మిడుతల విషయంలో కొద్దిగా తికమక పడతారు. మిడుత ఎగురునప్పుడు తన కాళ్ళను అదిమి తన్నటం ద్వారా అత్యంత వేగంగా ఎగురుతుంది. మిడుతలా కాక గొల్లభామ నిదానంగా ఎగురుతుంది. గొల్లభామ ఎటువంటి పరిసరాలలో జీవిస్తుందో చాలా వరకు ఆ పరిసరాలలో కలిసిపోయేలా రంగు, ఆకారం ఉంటుంది. చెట్ల ఆకుల మాదిరిగా, పుల్లల మాదిరిగా అక్కడి పరిసరాలకు తగ్గట్టుగా మారి జీవిస్తాయి. కానీ వాతావరణం కలుషతంగా మారడంవలన, సాటిలైట్ తరంగాల రేడియేషన్ పెరగడం వలన, అడవులు అంతరించిపోవడం వలన చాల వరకు కీటకాలు, పక్షులు అంతరించిపోతున్నాయి. అందులో ఒకటి ఈ గొల్లబామ. అడవులకు సరిఅయిన రక్షణ లేకపోవడం వలన అంతరించిపోవడం వలన జంతువులూ జనావాసాల మధ్యలోకి వస్తున్నాయి. వాతావరణం కలుషితానికి కారణాలన్నీ ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోని తగిన చర్యలు తీసుకున్నప్పుడే అరుదైన వృక్ష సంపద,



జంతువులను, పక్షులను, కీటకాలను కాపాడే అవకాశం ఉంటుంది. పరిరక్షించుకోకపోతే భవిష్యత్ తరాలకు గూగుల్ లో వెతికి మాత్రమే చూపించాల్సి వస్తుంది.

వై. సంజీవ కుమార్
ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్.
9393613555, 9493613555.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం

**జనగామ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డిన ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగాజనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర పాల్గొని మాట్లాడుతూ.... దేశ స్వాతంత్రం తెచ్చిన గొప్ప చరిత్రగల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,తెలంగాణ రాష్ట్రము ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి మన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజలకోసం పాటుపడేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ స్థాపించి 137 సంవత్సరాలు పూర్తై 138 సంవత్సరంలోకి అడుగిడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్టం ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎనో సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, పొన్నాల లక్ష్మయ్య నాయకత్వంలో పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ఓబీసీ సెల్ రాష్ట్ర కో కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్ జిల్లా



నాయకులు కట్ల కృష్ణ బడికె కృష్ణ స్వామి, పంపర మల్లేశం, యూత్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షుడు యండి మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జనగామ మండల ఉపాధ్యక్షులు గుజ్జుల మధు యండి సర్వర్, జనగామ మండల ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్, గోపీరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు నర్సిరెడ్డి, వెంకిర్యాల గ్రామ అధ్యక్షుడు ప్రసాద్, పెద్ద రాంచర్ల ఎంపీటీసీ కాంటెస్ట్ అభ్యర్థి కలకుంట్ల శ్యామ్, మైనార్టీ సెల్ నాయకు జాఫర్ షరీఫ్, బండారు శ్రీనివాస్, సుల్తాన్, గోవింద రెడ్డి, వేముల మల్లేశ్, మచ్చ సందీప్, దేవర సత్తయ్య, సౌడ మహేష్, యండి అజం, పులిగిల్ల శివ, పెంబర్తి గ్రామ నాయకులు శీలం కొండల్ రెడ్డి, బత్తిని నిఖిల్, మహమ్మద్ అరిఫ్ ఫుద్దీన్, ఎం.డి. ఫేజ్లు రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బోధనా అభ్యసన సామాగ్రి ప్రదర్శన

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 28 (ప్రజామంటలు):** మండలంలోని అన్ని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులచే తయారు చేయబడిన బోధనా అభ్యసన సామాగ్రిని నేడు ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని శ్రీమతి జాజాల భీమేశ్వరి జగన్ రావు మరియు జెడ్పిటిసి శ్రీమతి కంఠం భారతి రమేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఉపాధ్యాయులచే తయారుచేయబడిన 98 బోధన ఉపకరణాలను ప్రదర్శించగా, మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు సందర్శించినారు. ఇట్టి ఉపకారణాల నుండి ఉత్తమమైన వాటిని సబ్జెక్టుకు ఒకటి చొప్పున నాలుగింటిని ఎంపిక చేసి జిల్లాస్థాయి టీఎల్ఎం మేళాకు జిల్లా స్థాయికి ఎంపికైన బోధనోపకరణాలు తెలుగు సబ్జెక్టులో యుపిఎస్ డబ్బా, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎంపీపీ ఎస్ ఇబ్రహీంపట్నం, పరిసరాల విజ్ఞానంలో యుపిఎస్ డబ్బా, గణితంలో పిఎస్ ఇబ్రహీంపట్నం పాఠశాలలు తయారుచేసిన బోధనా ఉపకరణాలు జిల్లా స్థాయికి పంపిస్తున్నట్లు మండల తొలి మెట్టు మండల నోడల్ అధికారి గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కటకం ప్రభు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నోముల లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ నేమూరి లతా సత్యనారాయణ, స్థానిక ఎంపీటీసీ సభ్యులు తిమ్మని రాములు, క్లస్టర్ నోడల్





అధికారులు గణేష్, నాగరాజ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎల్కతుర్తి డిసెంబర్ 28 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలో ఆవిష్కరిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేశం కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుఖినె సంతాజీ అన్నారు. మండల కేంద్రంలో 138 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ.... విదేశీ శక్తులకు వ్యతిరేకంగా ఇందిరా గాంధీ కొట్లాడారని అన్నారు. ప్రజల కోసం దేశ అభ్యున్నతి కోసం రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని రానున్న రోజుల్లో తప్పకుండా కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని విశ్వాసం మండల ప్రధాన కార్యదర్శి గొర్ర మహేందర్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ మండ సుమన్, మండల మహిళా అధ్యక్షురాలు పిన్నింటి సుష్మా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకులు జొన్నపు సురేందర్ రెడ్డి ప్రెస్ మీట్

**సైదాపూర్ డిసెంబర్ 28 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం సోమవారంగ్రామపంచాయతీ పరిధిలో గెర్రపల్లి కి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రామస్తులు బిజెపి నాయకులు జొన్నపు సురేందర్రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్థానిక ఎమ్మెల్యే స్థానిక అధికారులు రోడ్డు సౌకర్యం కల్పించని యెడల తనే



దగ్గరుండి తన సొంత ఖర్చులతో రోడ్డు పోప్పిస్తానని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం కొబ్బరి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సురేందర్ రెడ్డి తనే దగ్గరుండి స్వయంగా గ్రామానికి రోడ్డు వేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజు బిజెపి నాయకులు గెర్రెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్థానికులు బిజెపి నాయకులు జొన్నపు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ నివాసం హుస్నాబాద్ నియోజకవర్గ సింగాపురం కి కుత వేటు దూరంలో ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గ సైదాపూర్ మండలం రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే ఈ రోజు నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని అన్నారు. గ్రామస్తులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో అధికారులు స్పందించని పక్షంలో తను రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చి ఈరోజు రోడ్డు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి కుటుంబానికి దగ్గర అని చెప్పుకునే నాయకులు అభివృద్ధిని కుంటు పడేయటంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.





హుస్నాబాద్ లో ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేసిన చిగురుమామిడి మండల ఇందుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కంది రాజశేఖర్ రెడ్డి. మూడోసారి కూడా ఎమ్మెల్యే గా గెలిచి మంత్రిగా చూడాలని ఆయన అయ్యప్ప ను వేడుకున్నట్లు తెలిపారు.

## సబ్ స్టేషన్‌లో సిబ్బందితో రివ్యూ మీటింగ్

**గొల్లపల్లి డిసెంబర్ 28 (ప్రజామంటలు):** సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ చిల్వాకోడూర్ సబ్ స్టేషన్ లో సిబ్బందితో రివ్యూ మీటింగ్ కండక్ట్



చేసారు. ఇట్టి మీటింగులో ఎస్.ఈ. మాట్లాడుతూ.... సిబ్బంది రైతులతో సమన్వయం చేసుకొని వ్యవసాయ మోటార్ల బిల్లు వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు, అలాగే రైతులకు వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మరియు ట్రాన్స్ఫార్మర్ లు కాలి పోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు వ్యవసాయ మోటార్ల కు కెపాసిటర్ లు బింగించుకోవలని కోరారు. ఏవైనా ప్రమాదకర మైన లైన్లు ఉంటే పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడిఇ వరుణ్ ఏఇ మునీందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ములకనూరులో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (ప్రజామంటలు):** మూలుకనూర్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉసకోయిల ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్ని కొనియాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ చేస్తున్న



మోసాలకు ప్రజలు విసిగిపోయారని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరుప మండల ఉపాధ్యక్షులు ఒద్దుల సంపత్ బిసి సెల్ అధ్యక్షుడు పొన్నాల మురళి ఎస్సి సెల్ అధ్యక్షుడు తాల్లాపెల్లి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిందురాల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారగోని నరేందర్, వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు, గణవేన కొమ్మురయ్య, రాంచంద్రం, గజ్జి వీరయ్య, రఘనాయకుల వెంకట్ రెడ్డి, మాట్ల మొగిలి కొమురయ్య, శ్రీరామోజు మొండయ్య, తాళ్లపల్లి సదానందం, గట్టు ప్రభాకర్, యాకూబ్, అనదం ధర్మారెడ్డి, రవీందర్, రాజు శ్యామ్ స్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు నాంపల్లి మధుకర్ సురేష్, పొన్నాల అజయ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 33 కోట్ల లాటరి గెలుచుకున్న తుంగూర్ గ్రామ 'ఓగుల రాజు'

**ముక్కోటి ఏకాదశి పూల డెకోరేషన్ గూర్చి 1,50,000/- విరాళము**

**ధర్మపురి డిసెంబర్ 28 (ప్రజామంటలు):** ఇటీవలే దుబాయిలో నివసిస్తూ 33 కోట్ల లాటరి గెలుచుకున్న బీరుపూర్ మండలం తుంగూర్ గ్రామవాసి ధర్మపురి




శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో తేది 02-01-2023 ముక్కోటి ఏకాదశి ఉత్సవానికి గాను వారి తండ్రి అయిన కీ.శే. ఓగుల రాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు ఓగుల అజయ్ ముక్కోటి ఏకాదశి పూల డెకోరేషన్ గూర్చి 1,50,000/- విరాళముగా దేవస్థానం రెనవేషన్ కమిటి సభ్యులు ఇందారపు రామయ్య, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ ల చేతుల మీదుగా దేవస్థానం నకు అందజేసినట్లు దేవస్థానం ఈఓ తెలిపారు.

## చంద్రబాబు కందుకూరు సభలో అపశృతి..

**తొక్కిసలాటలో 8 మంది మృతి**

**అమరావతి,డిసెంబర్ 28 (ప్రజామంటలు) :** నెల్లూరు జిల్లా కందుకూరులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించిన సభలో అపశృతి చోటు చేసుకున్నది. సభా ప్రాంగణానికి దగ్గరలో మురికి కాలువ ఉండగా..



సభకు హాజరయ్యే క్రమంలో తొక్కిసలాట జరిగిందని సమాచారం. పలువురు కాలువలో పడిపోయగా.. ఈ ఘటనలో 8 మంది మృతి చెందినట్లు సమాచారం. తొక్కిసలాటలో పలువురు గాయపడగా.. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు.ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. మృతుల పిల్లలను ఎన్టీఆర్ ట్రస్టు విద్యాసంస్థల్లో చదివిపిస్తామని హామీ ఇచ్చారు. తోపులాట నేపథ్యంలో సభను రద్దు చేసుకున్నారు. బహిరంగ సభను సంతాప సభగా ప్రకటించారు. సంతాపంగా మృతులకు రెండు నిమిషాలు మౌనం ప్రకటించారు. ఆ తర్వాత ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు.

## పోలీసులకు చిక్కిన గిద్దలూరు దారి దోపిడీ దొంగలు

**అమరావతి,డిసెంబర్ 28 (ప్రజామంటలు) :** ప్రకాశం జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో సినిమా ఫక్కీలో నగదు, బంగారాన్ని దోచుకెళ్లిన ఘటనలలో 5గురు నిందితులను ప్రకాశం, నంద్యాల జిల్లాకు చెందిన పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.



నరసారావుపేటకు చెందిన బంగారం వ్యాపారులు శనివారం రాత్రి నంద్యాల నుంచి నరసారావుపేటకు కారులో బయలు దేరారు. వీరు ప్రయాణిస్తున్న కారును దుండగులు మరో కారులో వెంబడించి గిద్దలూరు మండలం దిగువమెట్ట చెక్‌పోస్టుకు కొంతదూరంలో కారును ఆపి కారు అద్దాలను ధ్వంసం చేశారు. వ్యాపారులను బెదిరించి వారిపై దాడి చేశారు. వారి వద్ద ఉన్న రూ. 45 లక్షలు నగదుతో పాటు 950 గ్రాముల బంగారాన్ని దోచుకుని పారి పోయారు. వ్యాపారస్థుల ఫిర్యాదు మేరకు గిద్దలూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిం చారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా దుండగులు ఉపయోగించిన కారు కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. దోపిడీకి పాల్పడ్డ దుండగులు మహానందిలో యాత్రికులుగా ప్రవర్తిస్తూ అక్కడే ఉండడంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని పట్టుకుని విచారించగా దోపిడీ విషయాన్ని అంగీకరించారు. నిందితుల వద్ద నుంచి నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే పట్టుబడ్డ దొంగలు వ్యాపారస్థులకు ఇన్ఫార్మర్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించి వ్యాపారస్థులను సైతం విచారిస్తున్నారు.

## ఏపీ పర్యటనకు సీజేఐ

**అమరావతి,డిసెంబర్ 28 (ప్రజామంటలు) :**ఏపీలో పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్



మంగళవారం ఆ రాష్ట్రానికి చేరుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీని ఈ నెల 30న ఆయన ప్రారంభించనున్నారు. సీజేఐ చంద్రచూడ్ తిరుమలకు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు

# ఆన్‌లైనే ... అన్నింటికీ మెయిన్ ...!

రెండేళ్ల కోవిడ్ సృష్టించిన విలయం నుంచి ఈ ఏడాది కొంత ఊరట పొందాం. ఎన్నో అనుభవ పాఠాలు మన కళ్లముందు సాక్షాత్కరించాయి. 20వ శతాబ్దపు ఆరంభంలో మొదలైనా నత్తనడకన సాగిన అనేక మార్పులు కోవిడ్ తరువాత చాలా స్పష్టంగా వేగంగా మారాయి. అలా 21వ శతాబ్ద నూతన మార్పులకు కోవిడ్ నాంది పలికింది. ఎన్నాళ్ల నుంచో మనకు సరిపడవని, అలవాటు లేనివని పక్కన పెట్టేసిన ఎన్నో పోకడలను అలవరుచుకున్నాం. ఆదాయాలు పెరగక పోయినా, వ్యయం పెరిగినా, అవసరమున్నా.. లేకపోయినా.. వాటినే అనుసరించాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయి. కోవిడ్ కాలంలో జనజీవనం పూర్తిగా స్తంభించి నగరాలు ఖాళీ అయ్యాయి. ఉపాధి కోసం వేల కిలోమీటర్లు దాటి ప్రయాణించిన నగర పునరావాసులంతా సొంతూళ్లకు వెళ్లిపోయారు. వీరిలో అందరూ కాకపోయినా కొంతమంది గ్రామాల్లోనే ఉపాధిమార్గాలు ఎంచుకున్నారు. చిన్న చిన్న పెట్టుబడులతో సొంత వ్యాపారాలు చేశారు. కాస్తో కూస్తో పోగు చేసుకున్న సంపదను వ్యాపారంలో పెట్టడం.. ఇంటిల్లిపాది కష్టపడడం.. చూశాం. కూరగాయలు పండించడం, పౌల్ట్రీ ఫారాలు పెట్టడం, చిన్న చిన్న వ్యాపార పంటలు పండించడం చేశారు. ఒకప్పుడు కుటీర పరిశ్రమల పేరుతో మహిళలు ఎక్కువగా కనిపించే ఈ రకం వ్యాపారాల్లో యువత ఎక్కువగా కనిపిస్తున్నారు.

2020 పరీక్షల ముందే మూతబడిన స్కూళ్లు.. కాలేజీలు ఈ ఏడాదే మొదలయ్యాయి. ఆన్‌లైన్ విధానం ముగిసి ఆఫ్‌లైన్ క్లాసులకు పిల్లలు హాజరయ్యారు. కానీ రెండేళ్ల సుదీర్ఘ విరామంతో విద్యాప్రమాణాలు దెబ్బతిని చదువులో వెనకబడ్డారు. లాక్‌డౌన్ కాలంలో అనివార్యంగా అలవాటుచేసుకున్న స్మార్ట్‌ఫోను వినియోగం నుంచి పిల్లలు ఇంకా బయటపడలేదు.

నగరాల్లో జీవనోపాధి చేసుకునే చిన్నా, చితక వేతన జీవుల కష్టాలు కోవిడ్ తరువాత మరింత రెట్టింపయ్యాయి. ఆదాయం లేదు.. వ్యయం పెరిగింది. సంపాదించింది పిల్లలకు రెండు పూటలా పెట్టడానికే సరిపోని పరిస్థితుల్లో ప్రభుత్వ స్కూళ్లల్లో అడ్మిషన్లు పెరిగాయి. ముఖ్యంగా అబ్బాయి, అమ్మాయి ఉన్న కుటుంబంలో బాలికలు ప్రభుత్వ బడులకు వెళ్తున్నారు.

ఈ ఏడాది జరిగిన విందులు, వినోదాలు, పెళ్లిళ్లు.. సభలు, సమావేశాలు, విహారయాత్రల వంటివన్నీ కోవిడ్ ముందటి రోజులను గుర్తుచేశాయి. ఒక్కొక్కటిగా ఆంక్షలు ఎత్తివేయడం మొదలైనప్పుడు అక్కడక్కడా కనిపించిన ఈ ధోరణి ఆర్నెళ్లు గడిచేసరికి పూర్తి స్థాయిలోకి మారింది.

**సాంకేతికతలో పెద్ద మార్పు**

కోవిడ్ తరువాత సాంకేతికత రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆన్‌లైన్ విద్యా విధానం ప్రారంభించినప్పుడు అందరికీ అందుబాటులోకి రాలేదు. పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. కానీ ఎప్పుడు స్కూళ్లు తెరుచుకుంటాయో.. ఆంక్షలు ఎప్పుడు ఎత్తివేస్తారో తెలియని అయోమయంలో అప్పులు చేసి మరీ స్మార్ట్‌ఫోన్లు కొన్నారు. అప్పటివరకు పిల్లలకు ఫోను దూరంగా ఉంచిన



తల్లిదండ్రులు తప్పనిసరిగా ఇవ్వాల్సివచ్చింది. ఇప్పుడు ఆఫ్‌లైన్ వచ్చినా స్మార్ట్‌ఫోనుకు అలవాటుపడిన పిల్లలు ఫోన్లకు అతుక్కుపోతున్నారు. రకరకాల వీడియోగేమ్స్, అడల్ట్ కంటెంట్‌కు అలవాటుపడ్డారు. తీవ్ర మానసిక ఒత్తిడితో పిల్లల ఆరోగ్యం దెబ్బతింటోంది.

ఉద్యోగస్తులు, మధ్య తరగతి కుటుంబాలలో కనిపించే స్మార్ట్‌ఫోను ఇప్పుడు పేద కుటుంబాల్లోనూ కనిపిస్తోంది. అప్పులు చేసి మరీ వేల రూపాయలు పెట్టి ఫోన్లు కొంటున్నారు. క్లాసు రూంలో అర్థంకాని విషయాలు ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చన్న అభిప్రాయం విద్యార్థుల్లో వ్యక్తమవుతోంది. మారుమూల గ్రామం నుంచైనా ప్రపంచంలో ఎక్కడెక్కడి పోకడలు అర్థం చేసుకోవచ్చన్న వాదనలు సాధారణ జనంలో బలంగా వినబడుతున్నాయి.

**ఆన్‌లైన్ వ్యాపారం..**

కోవిడ్ కాలంలో ప్రత్యక్ష వ్యాపార కేంద్రాలన్నీ మూతబడడంతో ఆన్‌లైన్ వ్యాపారం జోరందుకుంది. ముందుగా మందులు, ఇంజక్షన్లు, నిత్యవసరాలతో ఆన్‌లైన్ వ్యాపారానికి అందరూ దగ్గరయ్యారు. ఆ తరువాత కూడా ఏ చిన్న వస్తువు కావాలన్నా ఆన్‌లైన్‌లోనే తెప్పించుకుంటున్నారు. షాపుకు వెళ్లే తీరిక లేక కాదు.. కోవిడ్ కాలంలో అలవాటైన విధానం నుంచి బయటపడకపోవడం.

**డిజిటల్ యుగం..**

కోవిడ్ తరువాత కాలాన్ని డిజిటల్ యుగంగా పరిగణించాలి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత అభివృద్ధి సాధించినా దేశ జనాభా డిజిటల్‌కు మారాలంటే చాలా ఏళ్లు పడుతుందన్న అంచనా ఉండేది. కరోనా తరువాత ఆ అంచనా తప్పింది. చిన్నచిన్న దుకాణాల దగ్గర నుంచి తోపుడు బండి మీద వ్యాపారం చేసుకునేవాళ్లు కూడా డిజిటల్ వేదికగా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారు. కోవిడ్ సమయంలో అనివార్యంగా అలవాటు చేసుకున్న విధానాన్నే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. పదుల రూపాయల నుండి లక్షలు, కోట్ల రూపాయల వరకు అన్ని లావాదేవీలు డిజిటల్‌గానే సాగుతున్నాయి.

కోవిడ్ సమయంలో మనం చూసిన ఇంకో మార్పు ఆన్‌లైన్ మీటింగ్‌లు. ఇంట్లోనే కూర్చొని ఎక్కడెక్కడి వారితోనో జూమ్‌లో సమావేశం కావడం అలవాటైంది. సాధారణ జనజీవనం ప్రారంభమైనా ఇప్పటికీ జూమ్ సమావేశాలు జరుగుతున్నాయి.

పాఠాల్లోనే కాదు, ప్రయాణాల్లోనూ ఆన్‌లైన్ వాడకం పెరిగింది. మునుపెన్నడూ లేనన్ని ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్స్ ఈ మధ్యకాలంలో పెరిగాయి. ఆన్‌లైన్ విధానం ఇప్పుడు ప్రతిఒక్కరి అత్యవసర వినియోగంగా మారింది. నేరస్తులను పట్టుకోవాలన్నా.. మిస్సింగ్ కేసులు ఛేదించాలన్నా స్మార్ట్‌ఫోను ద్వారా సులభంగా కనిపెట్టేయొచ్చని ఎన్నో సందర్భాల్లో రుజువైంది.

మొత్తంగా చూసుకుంటే కోవిడ్ కాలంలో మనకు ఎన్నో చేదు జ్ఞాపకాలు ఎదురయ్యాయి. కానీ, కోవిడ్ తరువాత ప్రజల జీవనయానంలో పెనుమార్పులు వచ్చాయి. మార్పు ప్రతిదీ మంచిదే! అయితే, ఈ మార్పు సామాన్యుల కన్నా పెట్టుబడిదారులకు ఎక్కువగా మేలు చేయటమే గమనార్హమైన సంగతి !

# ఆవరిస్తున్న పారిశ్రామిక మాంద్యం

చిన్న, మధ్య తరహా పారిశ్రామిక రంగాలను ఊపిరాడకుండా చేయడం కూడా అసమానతల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. నయా ఉదారవాద విధానాలు మాత్రమే కాక, ప్రస్తుత ప్రభుత్వపు తప్పుడు విధానాలు కూడా దీనికి కారణం. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు చేసే ఉత్పత్తుల స్థానాన్ని బడా పరిశ్రమల ఉత్పత్తులు ఆక్రమిస్తాయి. అవే సరుకులు చిన్న పరిశ్రమల్లో గనుక తయారైతే, వాటిని తయారు చేయడానికి ఎక్కువమంది కార్మికులు అవసరం అవుతారు. వాటిని ఇప్పుడు బడా పరిశ్రమల్లో ఉత్పత్తి చేస్తున్నారు గనుక అందుకు తక్కువ మంది కార్మికులు సరిపోతారు. ఆ విధంగా కూడా కార్మిక వర్గపు స్థూల ఆదాయం తగ్గిపోతుంది. అది వారి కొనుగోలుశక్తిని మరింత దెబ్బ తీస్తుంది. అందువలన పారిశ్రామిక సరుకుల డిమాండ్ మరింత తగ్గుతుంది.గ్రామీణ పేదల ఆదాయాలు తగ్గడానికి, పట్టణాల్లోని శ్రామికుల ఆదాయాలు తగ్గడానికి లింకు ఉండడం నయా ఉదారవాద కాలపు లక్షణం. గ్రామీణ పేదరికం పెరిగితే అక్కడివారు పట్టణాలకు వలసలు వస్తారు. దాంతో పట్టణాల్లో ఉద్యోగాల కోసం పోటీ పడేవాళ్ళు పెరుగుతారు. దానివలన పట్టణ కార్మికుల వేతనాలు కూడా తగ్గిపోతాయి. అందువలన కూడా పారిశ్రామిక సరుకుల డిమాండ్ తగ్గిపోయి మాంద్యం పెరుగుదలకు దోహదం చేస్తుంది.అక్టోబర్ 2021 మాసంతో పోల్చితే అక్టోబర్ 2022లో పారిశ్రామిక ఉత్పత్తి సూచిక 4 శాతం పడిపోయింది. సహజంగానే దీని గురించి చర్చ జరుగుతోంది. ఇలా పడిపోవడానికి కోవిడ్ లాక్‌డౌన్ కారణం అంటూ సాకులను ఇప్పుడు చూపించడం సాధ్యం కాదు. ఎందుకంటే ఈ కాలంలో కోవిడ్ ప్రభావం ఆర్థిక వ్యవస్థ మీద ఏమీ లేదు. కాబట్టి ఈ మారు పారిశ్రామిక ఉత్పత్తి ఈ విధంగా పడిపోవడం మన దేశ ఆర్థిక వ్యవస్థలో లోతుగా వేళ్ళూనుకునివున్న ఏదో రోగాన్ని సూచిస్తోంది. అయితే, తక్షణం కనిపిస్తున్న ఈ పారిశ్రామిక ఉత్పత్తి పతనాన్ని మాత్రమే చూస్తే గత కొంత కాలంనుంచీ మన పారిశ్రామిక ఉత్పత్తిలో ఎదుగూ బొదుగూ లేకుండా ఉంటున్నదన్న వాస్తవం మరుగున పడిపోతుంది. పారిశ్రామిక ఉత్పత్తి సూచికను లెక్కించేందుకు ప్రాతిపదికగా ఒకానొక సంవత్సరపు ఉత్పత్తిని మూల సంవత్సరంగా ఎంచుకుంటారు. అయితే, మన ప్రభుత్వం ఆ మూల సంవత్సరాన్ని పదే పదే మార్చేస్తూ వుంటుంది. అందువలన వేర్వేరు మూల సంవత్సరాల ప్రాతిపదికన లెక్కించే పారిశ్రామిక సూచికలను పోల్చి చూడడం గందరగోళంగా ఉంటుంది. దానిని నివారించేందుకు మనం 2011-12 మూల సంవత్సరంగా లెక్కించిన సూచికను ప్రాతిపదికగా తీసుకుందాం. మన దగ్గర ఉన్న తాజా ప్రాతిపదిక అదే. 2011-12 నుంచి 2019-20 వరకూ, అంటే కరోనా మహమ్మారి కన్నా ముందరి కాలంలో, మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి కేవలం 29 శాతం మాత్రమే పెరిగింది. అంటే సగటున ఏడాదికి 3.2 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. ఇది చాలా తక్కువ. అంతకు మునుపటి ఏ కాలానికి సంబంధించిన పారిశ్రామిక ఉత్పత్తితో పోల్చినా ఇది చాలా తక్కువ. మన నయా ఉదారవాద మేధావులు 1951-1965 సంవత్సరాల మధ్య కాలాన్ని "హిందూ వృద్ధి రేటు కాలం"గా పరిగణిస్తారు. ప్రభుత్వ జోక్యం మితిమీరిపోయివున్నందున ఆ కాలంలో దేశంలో ఆర్థిక వృద్ధి చాలా తక్కువగా నమోదైందని విమర్శిస్తారు. ఎదుగూ బొదుగూ లేని ఆర్థిక వృద్ధి అని చెప్పడానికి వెటకారంగా "హిందూ వృద్ధిరేటు" అని అంటారు. అయితే, అటువంటి కాలంలో కూడా వృద్ధి 7 శాతం మించి ఉంది (1956 ప్రాతిపదికన). 2004-05 మూల సంవత్సరంగా లెక్కిస్తే 2004 నుంచి 2014-15 మధ్య కాలంలో పారిశ్రామిక వృద్ధి 5.87 శాతం ఉంది. అంటే ఇటీవల కాలంలో పారిశ్రామిక వృద్ధి రేటు బాగా పడిపోయిందని స్పష్టం అవుతోంది. ఇంతకాలమూ నయా ఉదారవాద మేధావులు దేశ ఆర్థిక వృద్ధి గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువ వేగంగా సాగుతోందని, దేశం ముందుకు దూసుకుపోతోందని చెప్పుకుంటూ వచ్చిన దానికి వాస్తవ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. స్వాతంత్ర్యానంతరం నయా ఉదారవాద విధానాలు అమలైన కాలంలో పారిశ్రామిక వృద్ధి అంతకు ముందరి కాలపు సగటు వృద్ధి కన్నా తక్కువగా ఉంది. అంతేగాక, నయా ఉదారవాద కాలంలో కూడా ఇటీవల వేగం మరీ తగ్గింది. ఈ పారిశ్రామిక వృద్ధి సూచికను లెక్క వేయడంలో చిన్న, మధ్య తరహా పారిశ్రామిక యూనిట్లను పరిగణనలోకి తగిన విధంగా తీసుకోరు. ఇటీవలి కాలంలో ఆ చిన్న, మధ్య తరహా యూనిట్లు తీవ్ర సంక్షోభంలో పడ్డాయి. నయా ఉదారవాద విధానాల కారణంగా వాటికి ప్రభుత్వ మద్దతు నిలిచిపోయింది. అయితే, అది ఒక్కటే వాటి సంక్షోభానికి కారణం కాదు. దానికి తోడు మోడీ ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి వంటి తప్పుడు విధానాలతో వాటిని మరింత సంక్షోభంలోకి నెట్టింది. ఆ యూనిట్ల పరిస్థితిని కూడా లెక్కలోకి తీసుకుంటే వాస్తవ పారిశ్రామిక వృద్ధి సూచిక ఇంకా తక్కువగా ఉంటుంది. కోవిడ్ అనంతర కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి తిరిగి కోలుకోవడం చాలా బలహీనంగా ఉంది. మామూలుగానైతే, సరుకుల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినప్పుడు ఆ సరుకులకు డిమాండ్ వాయిదా పడుతుంది. అనంతరం మళ్ళీ వృద్ధి సంభవించి వేగం పుంజుకున్నప్పుడు అంతవరకూ బిగబట్టుకున్న డిమాండ్ సాధారణ డిమాండ్ కు అదనంగా తోడవుతుంది. అందుకే యుద్ధం జరిగిన కాలంలో ఉత్పత్తికి అంతరాయం కలిగిన తర్వాత యుద్ధానంతర కాలంలో ఉత్పత్తి ఒక్కసారి పుంజుకుంటుంది. కాని కోవిడ్ అనంతర కాలంలో మాత్రం అటువంటి పుంజుకోవడం అనేది ఏదీ జరగలేదు.




అంతేగాక, అంతవరకూ కొనసాగిన మాంద్యం ఆతర్వాత కూడా కొనసాగడమే గాక, మరింత దిగజారింది. ఆ విధంగా పారిశ్రామిక మాంద్యం మన ఆర్థిక వ్యవస్థ సహజ స్వభావం కింద మారిపోయింది. ఈ విధంగా మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎందుకు తయారైంది? ఇక్కడ రెండు అంశాలు అత్యంత ప్రాధాన్యతను కలిగివున్నాయి. ఆదాయాలలో పెరుగుతున్న అసమానతల ఫలితంగా పారిశ్రామిక సరుకులకు డిమాండ్ అంతకంతకూ కుంచించుకు పోతోంది. అత్యధికులుగా ఉన్న ప్రజానీకపు కొనుగోలుశక్తి పరిమితంగా ఉండడమే గాక, పెరుగుతున్న ఆదాయాల అసమానతల కారణంగా...వాళ్ళ కొనుగోలుశక్తి సాపేక్షంగా తగ్గుతోంది కూడా. ఇది నయా ఉదారవాద విధానాల పుణ్యమే. నాలుగేళ్ళకోమారు నిర్వహించే సర్వేల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో వాస్తవ తలసరి ఖర్చు 2011-12 కి, 2017-18 సంవత్సరాల మధ్య 9 శాతం మేరకు తగ్గిపోయింది. ఇందులో శ్రామిక ప్రజల తలసరి ఖర్చు ఇంకా ఎక్కువే తగ్గిపోయింది. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల్లోని భూస్వాములకు, ధనిక రైతులకు ఆదాయాలు తగ్గిపోయింది ఏమీ లేదు. వారిని మినహాయించి లెక్క వేస్తే గ్రామీణ పేదల తలసరి ఖర్చు మరీ తక్కువగా ఉంటుంది. గ్రామీణ భారతంలో తలసరి ఖర్చు తగ్గడంతో పారిశ్రామిక సరుకుల డిమాండ్ తగ్గడం అనివార్యంగా జరుగుతుంది. గ్రామీణ పేదల ఆదాయాలు తగ్గడానికి, పట్టణాల్లోని శ్రామికుల ఆదాయాలు తగ్గడానికి లింకు ఉండడం నయా ఉదారవాదకాలపు లక్షణం. గ్రామీణ పేదరికం పెరిగితే అక్కడివారు పట్టణాలకు వలసలు వస్తారు. దాంతో పట్టణాల్లో ఉద్యోగాల కోసం పోటీ పడేవాళ్ళు పెరుగుతారు. దానివలన పట్టణ కార్మికుల వేతనాలు కూడా తగ్గిపోతాయి. అందువలన కూడా పారిశ్రామిక సరుకుల డిమాండ్ తగ్గిపోయి మాంద్యం పెరుగుదలకు దోహదం చేస్తుంది. చిన్న, మధ్య తరహా పారిశ్రామిక రంగాలను ఊపిరాడకుండా చేయడం కూడా అసమానతల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. నయా ఉదారవాద విధానాలు మాత్రమే కాక, ప్రస్తుత ప్రభుత్వపు తప్పుడు విధానాలు కూడా దీనికి కారణం. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు చేసే ఉత్పత్తుల స్థానాన్ని బడా పరిశ్రమల ఉత్పత్తులు ఆక్రమిస్తాయి. అవే సరుకులు చిన్న పరిశ్రమల్లో గనుక తయారైతే, వాటిని తయారు చేయడానికి ఎక్కువమంది కార్మికులు అవసరం అవుతారు. వాటిని ఇప్పుడు బడా పరిశ్రమల్లో ఉత్పత్తి చేస్తున్నారు గనుక అందుకు తక్కువమంది కార్మికులు సరిపోతారు. ఆ విధంగా కూడా కార్మికవర్గపు స్థూల ఆదాయం తగ్గిపోతుంది. అది వారి కొనుగోలుశక్తిని మరింత దెబ్బ తీస్తుంది.

# ప్రాణాంతక ప్రమాదాలు

ప్రాణాధార మందులు తయారుచేసే ఫార్మా పరిశ్రమలు అక్కడ పనిచేసే ఉద్యోగుల, సిబ్బంది ప్రాణాలను తోడేసే మృత్యుకుహరాలుగా మారడం దారుణం. యాజమాన్యాల తప్పిదాలు, డెవలపర్‌గా ఉన్న సంస్థ నిర్లక్ష్యం, తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన పలు విభాగాల అధికార యంత్రాంగం వైఫల్యం... వెరసి విలువైన ప్రాణాలను బలిగొంటున్నాయి. అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీ లారస్ ల్యాబ్స్‌లో తాజా ప్రమాదం నలుగురిని బలిగొనడం, మరొకరు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండటం బాధాకరం. ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే... మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం చెల్లించడం, గంభీర ఉపన్యాసాలు చెప్పి చేతులు దులుపుకోవడం ఆయా కంపెనీల యాజమాన్యాలకు, ఉన్నతాధికారులకు, పాలకులకు పరిపాటిగా మారిపోయింది. ఈ ఏడాదిలోనే ఈ ఫార్మాసిటీలో పది ప్రమాదాలు జరిగాయంటేనే నిర్లక్ష్యం ఏ మేరకు మేటలు వేసిందో అర్థం చేసుకోవచ్చు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్‌ఇజెడ్‌లో మూడు వేల ఎకరాల్లో ఉన్న ఫార్మా పరిశ్రమల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. పెద్దపెద్ద కొలిమిలతో పనిచేసే పరిశ్రమలకు కూడా... సొంతంగా ఒక్క అగ్ని మాపక వాహనం కూడా లేదంటే భద్రతపై వాటి నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు.

పరిశ్రమల్లో భారీ ప్రమాదాలను గుర్తు చేసుకుంటేనే మానవ ప్రాణాల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో, పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో కళ్లకు కడుతుంది. రెండేళ్ల క్రితం ఎల్‌జి పాలిమర్స్ పరిశ్రమ నుంచి విషవాయువులు లీకై పరిసర ప్రాంతాలకు చెందిన 12 మంది మరణించగా, వందలాదిమంది ఆసుపత్రి పాలైన ఘటనను తలచుకుంటేనే కలవరం కలుగుతుంది. పరవాడ ఫార్మాసిటీ లోనే అజిక బయోఫోర్‌లో ఐదేళ్ల క్రితం నాటి ప్రమాదంలో ఐదుగురు, సాయినార్ ఫార్మాలో గత ఏడాది మరో ఘటనలో ముగ్గురు బలయ్యారు. సీడ్స్ దుస్తుల పరిశ్రమలో విషవాయువులు లీకై 200 మంది మహిళలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పటివరకూ పరవాడ ఫార్మాసిటీ లోని ఔషధ పరిశ్రమల్లో జరిగిన 70 ప్రమాదాల్లో 49 మంది ప్రాణాలు కోల్పోగా, 93 మంది క్షతగాత్రులయ్యారు. ఈ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు పరిసర



గ్రామాల ప్రజలు సైతం ఈ ప్రమాదాల పట్ల, లీకవుతున్న విషవాయువులు, వ్యర్థజలాల పట్ల ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది, ఉద్యోగులుసైతం విషవాయువులను పీల్చి అనేక జబ్బులకు గురవుతున్నారు.

పరిశ్రమల్లో ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ డిపార్ట్‌మెంట్, బాయిలర్ ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా తనిఖీలు చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు నివేదికలను రూపొందించి, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడం మినహాయిస్తే... ప్రమాద కారణాలపై నివేదికలను విడుదల చేసిన పరిస్థితి కూడా లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట ప్రభుత్వ శాఖల నుండి జరగవలసిన తనిఖీలు దాదాపు నిలిపివేశారు. దాంతో కంపెనీల ఇష్టారాజ్యంగా ఉంది. ఫార్మా పరిశ్రమల్లో వినియోగించే హానికరమైన రసాయనాలపై ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం, రక్షణ పరికరాలు సమకూర్చడం తదితర చర్యలన్నింటినీ పరిశ్రమలు గాలికొదిలేశాయి. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ రసాయనాలను శుద్ధి చేయడం, పర్యావరణ పరిరక్షణకు, వాతావరణంలో విషవాయువుల మోతాదును తగ్గించడానికి గ్రీన్ బెల్ట్‌ను ఏర్పాటు చేయడం, రహదారులను నిర్మించడం... లాంటి చర్యలను డెవలపర్‌గా ఉన్న సంస్థ చేపట్టాలి. పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థ రసాయనాలను కొంతమేర శుద్ధి చేయకుండానే సమీపంలోని చెరువుల్లోకి, సముద్రంలోకి విడిచిపెట్టడం వల్ల భూగర్భజలాలు విషతుల్యమవుతున్నాయని, అర్ధరాత్రి సమయంలో విషవాయువులను విడిచిపెడుతున్నారని ఆరోపణలొస్తున్నాయి. ఇప్పటికైనా... ఉద్యోగుల, సిబ్బంది ప్రాణాలను కాపాడటం... పరిసర ప్రాంతాల వారికి సైతం కాలుష్యం నుంచి ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలను పరిశ్రమల యాజమాన్యాలు, సెజ్ డెవలపర్ సంస్థ చేపట్టాలి. చట్టబద్ధంగా, అన్ని ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో ప్రభుత్వ అధికారులు తనిఖీ చేసి పర్యవేక్షించాలి. కార్మికుల ప్రాణాలకు, ప్రజల జీవనానికి అవసరమైన పర్యావరణాన్ని కాపాడడం ప్రభుత్వ బాధ్యత. అందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి.



# వాల్తేరు వీరయ్య డబ్బింగ్‌లో చిరు, రవితేజ

'ఆచార్య', 'గాడ్‌ఫాదర్' వంటి బ్యాక్ టు బ్యాక్ ఫేయిల్యూర్స్ తర్వాత చిరంజీవి నుండి వస్తున్న సినిమా 'వాల్తేరు వీరయ్య'. బాబీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్‌లు, పాటలు సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్రయూనిట్ ఇప్పటి నుండి ప్రమోషన్‌లు మొదలు పెట్టింది. తాజాగా వాల్తేరు వీరయ్య సెట్‌లోనే ప్రెస్ మీట్ నిర్వహించి సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తాజాగా ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు మొదలయ్యాయి. చిరంజీవితో పాటు రవితేజ కూడా డబ్బింగ్ స్టూడియోకి వచ్చాడు. ప్రస్తుతం ఆ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. రవితేజ ఈ సినిమాలో పోలీస్ అధికారిగా కనిపించనున్నాడు. ఇటీవలే రిలీజైన ఆయన టీజర్‌కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది. చిరంజీవి ఈ చిత్రంలో యూనియన్ లీడర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. చిరుకు జోడీగా శృతిహాసన్ నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు.

# శరవేగంగా ఆర్‌సి-15 షూటింగ్

## ఫస్ట్ లుక్ కోసం అభిమానుల ఆత్రుత



మెగా అభిమానులతో పాటు ప్రేక్షకులు కూడా ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న ... లెజెండరీ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్‌సి15' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్ ద్విపాత్రాభినయం చేయనున్నాడు. ఇప్పటికే లీకైన చరణ్ లుక్స్ సినిమాపై విపరీతమైన అంచనాలు నెలకొల్పాయి. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాతో చరణ్‌కు అంతర్జాతీయ స్థాయిలో క్రేజ్ వచ్చింది. దాంతో చరణ్ సినిమాకు సంబంధించి ఎలాంటి అప్‌డేట్‌లు వచ్చిన అవి క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. కాగా తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఇటీవలే రాజమండ్రిలో కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో కర్నూల్‌లో బిగ్ షెడ్యూల్‌ను ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో కొండారెడ్డి బురుజు దగ్గర చరణ్‌పై కీలక ఎపిసోడ్‌ను చిత్రీకరించనురు. అంతేకాకుండా ఈ సినిమాలో గూస్‌బంప్స్ తెప్పించే సీన్లలో ఇది కూడా ఒకటని సమాచారం. ప్రస్తుతం ఈ షెడ్యూల్‌కు సంబంధించిన ఏర్పాట్లు జరగుతున్నాయట. కాగా జనవరి మొదటి వారంలో షూటింగ్ ప్రారంభం కానుందట. ఇక షూటింగ్ ప్రారంభమై నెలలు గడుస్తున్న రామ్‌చరణ్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేయకపోవడంతో మెగా అభిమానులు చిత్రబృందంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దాంతో మెగా ఫ్యాన్స్‌ను సంతోష పరిచేందుకు ఆర్‌సీ15 మేకర్స్.. చరణ్ పోస్టర్‌ను సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తున్నారట. ఈ సినిమాకు సర్కారోడు అనే టైటిల్‌ను పరిశీలనలో ఉంచారు. చరణ్‌కు జోడీగా కియారా అద్వానీ ఈ సినిమాలో నటిస్తుంది. సునీల్, శ్రీకాంత్, అంజలీ, ఎస్.జే సూర్య కీలకపాత్రల్లో నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నాడు.

# అవకాశాల కోసం అనన్య ఎదురుచూపు



విజయ్ దేవరకొండ లైగర్ సినిమాలో నటించిన అనన్య పాండే పాన్ ఇండియా రేంజ్‌లో సక్సెస్ అందుకుని బిజీ అవ్వాలని అనుకుంది. కానీ దురదృష్టవశాత్తు ఆ సినిమా డిజాస్టర్ కావడంతో మళ్ళీ ఒక్కసారిగా ఫామ్ కోల్పోయినట్లు అయింది. అప్పటివరకు హిందీ సినిమా ఇండస్ట్రీలో కాస్త బిజీగా కనిపించిన అనన్య ఇప్పుడు మాత్రం అనుకున్నంత స్థాయిలో అవకాశాలు అందుకోవడం లేదు. కానీ గ్లామర్ బ్యూటీగా వ రా త్రం ఆమెకు మంచిది క్రేజ్ ఉంది. సోషల్ మీడియాలో ఎలాంటి ఫోటో పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లోనే వైరల్ అవుతూ ఉంటుంది. ఇక రీసెంట్ గా అనన్య పాండే బికినీ ఫోటోలతో ఇంటర్నెట్ ప్రపంచంలో హడావిడి చేస్తోంది. గ్యాప్ లేకుండా అమ్మడు బికినీ అందాలతో ఎంతగానో హైలెట్ అయ్యే ప్రయత్నం చేస్తుంది.ఇక కొద్దిసేపటి క్రితం పోస్ట్ చేసిన బికినీ ఫోటోలో మాత్రం అమ్మడు గతంలో కంటే ఎక్కువ ఘాటైన స్టిల్ ఇచ్చింది. తెల్లని బికినీలో కింద కూర్చుని చాలా ఘాటుగా స్టిల్ అయితే ఇచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటో సోషల్ మీడియాలో కూడా వైరల్ గా మారింది. ఇక సినిమాల విషయానికి వస్తే మళ్లీ ఆమెకు కరణ్ జోహార్ అవకాశాలు ఇచ్చే విధంగా కొత్త తరహా కథలను వెతుకుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఖో గయే హమ్ కహాన్ అనే ఒక సినిమాలో నటిస్తున్న ఈ బ్యూటీ అలాగే డ్రీమ్ గర్ల్ అనే మరొక లేడీ ఓరియంటెడ్ సినిమా కూడా చేస్తోంది. ఈ రెండు సినిమాలు మాత్రమే ప్రస్తుతం చేతుల్లో ఉన్నాయి. ఇక కరణ్ జోహార్ మాత్రం మరో సినిమా కోసం అనన్య పాండేను ఫైనల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అసలైతే లైగర్ సినిమా తర్వాత ఈ బ్యూటీ తెలుగులో కూడా మరికొన్ని సినిమాలు చేసి క్రేజ్ పెంచుకోవాలని అనుకుంది. కానీ ఆ సినిమా డిజాస్టర్ కావడం వలన ఇప్పుడు తెలుగులో నుంచి ఎలాంటి ఆఫర్లు అయితే రావడం లేదు. మరి భవిష్యత్తులో మీడియం రేంజ్ హీరోలతో అవకాశాలు వస్తే చేస్తుందో లేదో చూడాలి.



మా బావ మనోభావాలు పాట సుందరి చంద్రిక రవి

# చిన్నప్పుడే కూచిపూడి, కథక్‌లు నేర్చుకున్నా

గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మూవీ 'వీరసింహారెడ్డి' జనవరి 12న సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. శ్రుతి హాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్నారు. మంచి ఫామ్ లో వున్న ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని మూడో సింగిల్ గా విడుదలైన 'మా బావ మనోభవాలు దెబ్బతిన్నాయి' పాట అందరినీ అలరిస్తోంది. ఈ పాటలో చంద్రిక రవి ఈ స్పెషల్ సాంగ్ లో సందడి చేసింది. ఆస్ట్రేలియాలో ఓ చిన్న టౌన్ లో పుట్టిన చంద్రిక, కుటుంబ మూలాలు దక్షిణ భాతరదేశం లో వున్నాయి అని చెప్తోంది. చిన్నప్పటి నుండి సౌత్ సినిమాలు చూస్తూ పెరిగిందట. ఆమె కెరీర్ లో ఇంత త్వరగా ఇంత పెద్ద అవకాశం వస్తుందని ఆమె అనుకోలేదుట. ఆమె తన ఇంట్లో దక్షిణ భారత దేశ సంస్కృతిని కొనసాగిస్తారుట. అందుకు ఆమె తన తల్లి తండ్రులకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి అనింది. తనకు మూడేళ్ళు ఉన్నప్పుడే భరతనాట్యం, కూచిపూడి, కథక్ లాంటి నృత్యరూపకాలు నేర్పించారు. అలాగే వెస్ట్రన్ కల్చర్స్ కి సంబధించిన డ్యాన్సులు కూడా నేర్చుకున్నాను. మా అమ్మగారు మంచి డ్యాన్సర్. నాన్న గారు తబలా వాయిస్తారు. ఈ రకంగా సౌత్ ఇండియన్ కల్చర్, ఆర్ట్ అనేది నా జీవితంలో అంతర్భాగం అయ్యింది,' అని చెప్పింది చంద్రిక.పాట చిత్రీకరణ మరో రోజులో ముగుస్తుందనగా ఆమెకి వెన్ను కాస్త బెణికింది, దానితో ఆ నొప్పి చాలా బాధ పెట్టింది. ఆమె ఈ సంగతి సెట్ లో ఎవరికీ చెప్పకుండా నొప్పి ఉండగానే అలానే డాన్స్ చేసింది అని చెప్పింది. ఎందుకంటే మళ్ళీ ఇలాంటి అవకాశం ఆమెకి వస్తుందో లేదో అని. షూటింగ్ అయ్యాక దర్శకుడు గోపీచంద్, కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కి నొప్పి గురించి చెపితే, వాళ్ళు నొప్పి వున్నా కూడా అది కనపడకుండా అద్భుతంగా చేసిన ఆమె డాన్స్ కి మంచి కితాబు ఇచ్చారు.


# మార్కెట్ పెంచుకుంటున్న అజిత్



ప్రతి సినిమాకు అజిత్ తెలుగులో మార్కెట్ పెంచుకుంటూ పోతున్నాడు. మొన్నటి వరకు కోటీ రూపాయల మార్కెట్ కూడా లేని అజిత్.. 'వలిమై' సినిమాతో రెండు కోట్లకు పైగా మార్కెట్ పెంచుకున్నాడు. ఇక ఇప్పుడు తునివు సినిమాతో ఏకంగా రూ.3 కోట్ల ప్రీ బిజినెస్‌తో రంగంలోకి దిగడానికి సిద్ధమయ్యాడు. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన అజిత్ లుక్స్ సినిమాపై విపరీతమైన బజ్ క్రియేట్ చేశాయి. తెలుగులో తెగింపు పేరుతో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది.ఎప్పుడెప్పుడా అని అభిమానులు ఎదురు చూస్తున్న ఈ సినిమా ట్రైలర్ అప్‌డేట్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటించింది. తునివి ట్రైలర్ డిసెంబర్ 31న రిలీజ్ కానుంది. ఈ అప్‌డేట్‌తో అజిత్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఒకరోజు ముందుగానే న్యూ ఇయర్ వచ్చేసింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే తెలుగు ట్రైలర్ కూడా అదే రోజు రిలీజవుతుందా లేదా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో అజిత్ నెగెటీవ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నాడు. జిబ్రాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్‌తో కలిసి బేవ్యూ ప్రాజెక్ట్స్ బ్యానర్‌పై బోనీ కపూర్ అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తున్నాడు. ఇక గతంలో హెచ్. వినోద్, అజిత్ కాంబోలో తెరకెక్కిన వలిమై, విశ్వాసం సినిమాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాలు సాధించాయి. ఇక ఇప్పుడు ఈ సినిమా కూడా కమర్షియల్‌గా మంచి హిట్టవుతుందని చిత్ర యూనిట్ దీమాగా ఉంది.

# నేను ఇండస్ట్రీ వీడడం లేదు

## వీడియో పోస్ట్ విడుదల చేసిన యాంకర్ సుమ



తెలుగు ఇండస్ట్రీలో టాప్ యాంకర్ ఎవరు అనే ప్రశ్నకు అందరికి టక్కున గుర్తొచ్చే పేరు సుమ కనకాల. ప్రీ రిలీజ్ ఈవెంట్ అయినా, టాక్ షో అయినా తన కామెడీ టైమింగ్ తో అందరినీ ఆకట్టుకుంటుంది. అయితే, తాజాగా ఓ షో ప్రోమోలో 'యాంకరింగ్ నుంచి కొన్ని రోజులు విరామం తీసుకుంటున్నా. ఇంతకాలం నన్ను ఆదరించినందుకు చాలా థాంక్స్' అంటూ కన్నీళ్లు పెట్టుకుని చెప్పింది. ఆ వీడియో వైరల్ అయ్యేసరికి సుమ నిజంగానే యాంకరింగ్ నుంచి బ్రేక్ తీసుకుంటుందేమోనని అంతా అనుకున్నారు. దీంతో సోషల్ మీడియాలో పర్సనల్ మెసేజ్ లు చేసి ఏం జరిగిందని ఆరా తీస్తున్నారట. దీనిపై స్పందించిన సుమ వాస్తవాలు వివరిస్తూ ఒక వీడియో పోస్ట్ చేసింది. 'నేను రీసెంట్‌గా ఒక న్యూఇయర్ ఈవెంట్ కు యాంకరింగ్ చేశా. అందులో కాస్త ఎమోషనల్ అయిన మాట వాస్తవమే. కానీ, అది ఇండస్ట్రీని వీడుతున్నట్లు కాదు. ఈ విషయంపై వస్తున్న వార్తల్లో నిజం లేదు. ప్రోమో చూసి అంచనాకు రావద్దు. ఈ ఈవెంట్ మొత్తం చూస్తే మీకు అసలు విషయం తెలుస్తుంది. నేను టీవీ కోసం, ఎంటర్‌టైన్‌మెంట్ కోసం పుట్టా. ఇండస్ట్రీ విడిచి ఎక్కడికీ వెళ్లను. మీ వల్ల హ్యాపీగా ఉన్నా. హ్యాపీగా ఉండండి. అందరికీ హ్యాపీ న్యూ ఇయర్' అంటూ విషెస్ చెప్పింది. అది చూసిన సుమ ఫ్యాన్స్ అంతా ఊపిరి పీల్చుకున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com